# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 253, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 27 - నవంబర్ - 2024


### మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనే అంశంపై

## సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు



- తదుపరి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కావొచ్చన్న సంజయ్ రౌత్
- తమ తమ పార్టీల కోసం ఏక్‌నాథ్, అజిత్ పవార్ సొంతంగా నిర్ణయాలు తీసుకోలేరని వ్యాఖ్య

### బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ గురువు

## చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్... భారత్ తీవ్ర ఆందోళన



శాంతియుత నిరసన తెలుపుతున్న మైనార్టీలపై దాడులు సరికాదన్న భారత్

హిందువులు, మైనార్టీలకు రక్షణ కల్పించాలని బంగ్లా ప్రభుత్వానికి సూచన

న్యాయబద్ధమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా పని చేస్తున్న వారి అరెస్ట్ సరికాదన్న భారత్

## ట్రంప్ మొదలెట్టేశారుగా..
## ఆ దేశాలపై పన్నుల బాంబ్!




- కెనడా, మెక్సికో, చైనా వస్తువులపై పన్నుల పెంపునకు సిద్ధమైన ట్రంప్
- మెక్సికో, కెనడాలపై 25 శాతం... చైనాపై 10 శాతం పన్నుల విధింపు
- ఈ పన్నులు విధించే పత్రాలపై జనవరి 20న సంతకాలు చేయనున్నట్లు ట్రంప్ ప్రకటన

### పిల్లలకు అర్థమయ్యేలా భారత రాజ్యాంగాన్ని తీసుకురావాలి



ఏపీ సెక్రటేరియట్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

హాజరైన ముఖ్యమంత్రి, మంత్రులు

రాజ్యాంగ రూపకర్తలను అందరం స్మరించుకోవాలన్న లోకేశ్

అమరావతి : భారత రాజ్యాంగాన్ని పిల్లలకు అర్థమయ్యేలా తీసుకురావాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ సూచించారు. వచ్చే ఏడాది నుంచి ప్రతి విద్యార్థికి బాలల భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. ఏపీ సెక్రటేరియట్ లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఇతర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ...

## మున్సిపల్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష..

### కీలక నిర్ణయాలకు ఆమోదం

- డిసెంబర్ 31 నుంచి సింగిల్ విండో విధానం అమలు చేస్తున్నట్లు చెప్పిన మంత్రి నారాయణ
- భవనాలు, లేఅవుట్ల అనుమతులను సులభతరం చేసినట్లు మంత్రి వెల్లడి
- ఐదు అంతస్తుల వరకూ నిర్మాణాలకు లైసెన్సుడ్ సర్వేయర్ ద్వారా అనుమతులు ఇచ్చే విధానం ప్రవేశపెట్టినట్లు వెల్లడి






అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగంలో సంస్కరణల అమలుపై అధికారులు సమర్పించిన నివేదికలను సమీక్షించిన సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సమీక్ష అనంతరం మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు.

## 'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్' పథకాన్ని తీసుకొచ్చిన కేంద్రం



- స్కాలర్ రీసెర్చ్ ఆర్టికల్స్, జర్నల్ ప్రచురణలకు దేశవ్యాప్తంగా యాక్సెస్
- రూ.6 వేల కోట్ల బడ్జెట్‌తో కేంద్ర కేబినెట్ ఆమోదం
- ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ ఆర్అండ్‌డీ లేబొరేటరీలకు ఎంతో ప్రయోజనకరం
- స్కాలర్ రీసెర్చ్, జర్నల్ ప్రచురణలకు అందరికీ యాక్సెస్
- లేబోరేటరీల మెరుగుదలకు తోడ్పాటు

### గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం



ఢిల్లీ: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో ఆయన భేటీ కాసేపటి క్రితం ముగిసింది. సమావేశం ముగిసిన అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ... గజేంద్రసింగ్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. గతంలో ఆయన జలశక్తి మంత్రిగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టు కోసం ఎంతగానో సహకరించారని తెలిపారు. ఏపీ పర్యాటక రంగానికి సంబంధించి గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని పవన్ వెల్లడించారు. తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. గండికోటను ఇండియన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని గజేంద్రసింగ్ ను కోరామని చెప్పారు. మరోవైపు పవన్ కల్యాణ్ ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర జలశక్తి మంత్రి, కేంద్ర రైల్వే మంత్రి, కేంద్ర పంచాయతీ శాఖ మంత్రితో భేటీ కానున్నారు. పార్లమెంట్ లో ప్రధాని మోదీతో సమావేశం కాబోతున్నారు.

### ఏపీలో రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్...

## ఎవరికి ఛాన్స్...



ఆంధ్రప్రదేశ్ తో సహా నాలుగు రాజ్యసభ ఉప ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్) షెడ్యూల్ విడుదల

డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరగను

డిసెంబర్ 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్

న్యూఢిల్లీ,: ఇందులో భాగంగా... ఆంధ్రప్రదేశ్ కు మూడు, ఒడిశా, హర్యానా, బెంగాల్ రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది.

## చిట్టి నాయుడి చిప్ దొబ్బినట్లు ఉంది..

### సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు

- సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- సీఎం అవగాహనారాహిత్యంతో మాట్లాడితే ఎలా అని ప్రశ్న
- అదానీకి కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టులను తమకు ఆపాదిస్తున్నారని ఆగ్రహం
- అదానీ మేము అసలు ఎంకరేజ్ చేయలేదని స్పష్టం చేశారు



హైదరాబాద్, : సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి ప్రెస్ మీట్ అంతా ఫ్రస్ట్రేషన్, నిరాశ, నిస్పృహతో కనిపించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీతో తిట్లు పడిన తర్వాత వెనక్కి తగ్గాల్సి వస్తుందన్న బాధతో నన్ను కూడా ఇష్టమొచ్చినట్లు తిట్టాడని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికి ఆయన అనుకున్న ముఖ్యమంత్రి పదవి వచ్చిందని.. కావాల్సినంత దోపిడీ జరుగుతుందని.. ఇంకా ఎందుకు మమ్మల్ని తిడుతున్నాడో అర్థం కావటం లేదని విమర్శించారు. నిన్న ఆయన మాట్లాడిన మాటలు విన్న తర్వాత చిట్టినాయుడును చిప్ దొబ్బినట్లు అనిపించిందని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు

# ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు ముద్దు!

ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

మరోసారి ఈవీఎంలపై అనుమానాలు, బ్యాలెట్ పేపర్ల ఆవశ్యకతపై జగన్ చర్చ

భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు




అమరావతి,: ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 11 స్థానాలకు పరిమితం అయిన సంగతి తెలిసిందే ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 11 స్థానాలకు పరిమితం అయిన సంగతి తెలిసిందే.

మిగతా..2లో

### జనవరి 10 నుంచి 19 వరకూ తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం



- వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమీక్ష
- పది రోజులూ వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఇతర ఆర్జిత సేవల రద్దు
- సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన సమయం, ఇతర అంశాలపై రెండు వారాల్లో మరో సమీక్ష సమావేశం

### హైదరాబాద్‌లో మరో భారీ పెట్టుబడి..

## వేలాది ఉద్యోగాలు..



- అంబర్-రెసోజెట్ సంస్థ తెలంగాణ రాష్ట్రంలో మరో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది
- 250 కోట్లతో రాష్ట్రంలో కొత్త తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు

హైదరాబాద్, : హైదరాబాద్ మహా నగరంలో మరో భారీ పెట్టుబడి వస్తోంది. దేశవ్యాప్తంగా ఎంతగానో పేరుగాంచిన.. అంబర్-రెసోజెట్ సంస్థ తెలంగాణ రాష్ట్రంలో మరో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. రూ. 250 కోట్లతో రాష్ట్రంలో కొత్త తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన ఈ సంస్థ,

## మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనే అంశంపై
# సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కావొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా చేశారని తెలిపారు. ఇక, తమ పార్టీ కోసం ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సొంతగా నిర్ణయం తీసుకోలేరన్నారు. వీరిద్దరి పార్టీలు ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కనుసన్నల్లో నడుస్తాయన్నారు. ప్రస్తుతం బీజేపీ మెజార్టీ సీట్లు సాధించిందని, కాబట్టి కూటమిలోని ఇతర పార్టీల వారికి అవకాశం ఉండకపోవచ్చన్నారు. మహారాష్ట్ర ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం నేటితో ముగియనుంది. గడువులోగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుంటే రాష్ట్రపతి పాలన విధించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వార్తలు వస్తున్నాయి. బీజేపీ మెజార్టీ సీట్లు గెలిచినందున ఆ పార్టీకి అవకాశం వస్తుందని, దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవుతారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ గురువు
## చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్... భారత్ తీవ్ర ఆందోళన

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ,: ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిని బంగ్లాదేశ్ ప్రభుత్వం అరెస్ట్ చేయడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల భద్రత పట్ల విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి ఆయన పలు వ్యాఖ్యలు చేసినట్లు బంగ్లాదేశ్ మీడియా కథనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఢాకా విమానాశ్రయంలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఆయనకు కోర్టు బెయిల్‌ను నిరాకరించింది. ఆయన అరెస్ట్‌ను నిరసిస్తూ పలు సంఘాలు బంగ్లాదేశ్‌లో ఆందోళనలు చేపట్టాయి. చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్ట్, బెయిల్ నిరాకరణపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మైనార్టీలపై దాడులు సరికాదని భారత్ పేర్కొంది. హిందువులు, మైనార్టీలందరికీ భద్రత కల్పించాలని బంగ్లాదేశ్ అధికారులను కోరినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. బంగ్లాలో ఇప్పటికే హిందువులు, మైనార్టీలపై తీవ్రవాద గ్రూప్‌లు దాడులు చేస్తున్నాయని, ఇలాంటి సమయంలోనే అరెస్ట్ ఘటన ఆందోళనకరమని భారత్ పేర్కొంది. బంగ్లాదేశ్‌లో మైనార్టీ ఇళ్లలో దోపిడీలు, విధ్వంసం, దేవాలయాలను అపవిత్రం చేయడం వంటి దారుణాలు చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేసింది. శాంతియుత సమావేశాల ద్వారా న్యాయబద్ధమైన డిమాండ్ల కోసం పనిచేస్తున్న వారిని అరెస్ట్ చేయడం దురదృష్టకరమని పేర్కొంది.

కేంద్రం జోక్యం కోరిన ఇస్కాన్

చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకోవాలని ఇస్కాన్ అధికారులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తప్పుడు ఆరోపణలతో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఆయన విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇస్కాన్ అనేది శాంతి, ప్రేమగల భక్తి ఉద్యమమని తెలిపారు.

## ట్రంప్ మొదలెట్టేశారుగా..
# ఆ దేశాలపై పన్నుల బాంబ్!

మొదటి పేజి తరువాయి

నేషనల్ డెస్క్: అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువుల పన్నులపై కీలక నిర్ణయం తీసుకోబోతున్నారు. ప్రధానంగా కెనడా, మెక్సికో, చైనా వస్తువులపై పన్నుల పెంపునకు ఆయన సిద్ధమయ్యారు. మెక్సికో, కెనడాలపై 25 శాతం... చైనాపై 10 శాతం పన్నులు విధించే పత్రాలపై జనవరి 20న సంతకాలు చేయనున్నట్లు సోమవారం ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేశారు. చట్ట విరుద్ధమైన వలసలు, మాదక ద్రవ్యాల సరఫరాకు వ్యతిరేకంగా తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. "జనవరి 20న నా మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లలో ఒకటిగా, మెక్సికో, కెనడా దేశాల నుంచి అమెరికాకు వచ్చే అన్ని ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధించడానికి అవసరమైన అన్ని పత్రాలపై సంతకం చేస్తాను" అని ట్రంప్ తన పోస్టులో రాశారు. అలాగే చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 10 శాతం పన్ను విధించాలని నిర్ణయించుకున్నట్లు మరో పోస్టులో రాసుకొచ్చారు. ఇక అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ఆర్థిక ఎజెండాలో సుంకాలు కీలకమైనవి. ఎన్నికల ప్రచారంలోనూ ఈ విషయాన్ని ట్రంప్ పలుమార్లు ప్రస్తావించారు కూడా. తాను ప్రెసిడెంట్‌గా ఎన్నికయితే వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై పన్నులు విధిస్తానని తెలిపారు. అన్నట్టుగానే ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకోబోతున్నారు. కాగా, ఈ టారిఫ్ విధానం దేశ అభివృద్ధి, ద్రవ్యోల్బణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఎకనమిస్టులు హెచ్చరిస్తున్నారు. కానీ, ఈ విధానమే వాణిజ్య భాగస్వాములతో బేరసారాల్లో కీలకమవుతుందని ట్రంప్ మద్దతుదారులు చెబుతున్నమాట.

## పిల్లలకు అర్థమయ్యేలా
## భారత రాజ్యాంగాన్ని తీసుకురావాలి

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఇతర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... 1949 నవంబర్ 26న ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. రాజ్యాంగ రూపకర్తలను అందరం స్మరించుకోవాలని చెప్పారు. పిల్లలు, పెద్దలు అందరికీ అర్థమయ్యేలా రాజ్యాంగాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. పిల్లలే భారత భవిష్యత్తు అని చెప్పారు. మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ... సర్వసత్తాక గణతంత్ర దేశంగా భారత్ ను ప్రపంచంలో నిలబెట్టింది మన రాజ్యాంగమే అని అన్నారు. రాజ్యాంగాన్ని సరిగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు.

## 'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్'
## పథకాన్ని తీసుకొచ్చిన కేంద్రం

మొదటి పేజి తరువాయి



**న్యూఢిల్లీ,:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సోమవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' అనే నూతన పథకానికి పచ్చజెండా ఊపింది. స్కాలర్ రీసెర్చ్ ఆర్టికల్స్, జర్నల్ ప్రచురణలకు దేశవ్యాప్తంగా యాక్సెస్ కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ పథకానికి ఆమోదం తెలిపింది. 2025, 2026, 2027 వరుసగా మూడు క్యాలెండర్ సంవత్సరాలకు గానూ మొత్తం రూ.6,000 కోట్ల బడ్జెట్‌ను ఈ పథకానికి కేటాయిస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పథకం పూర్తిగా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుందని, వినియోగం సులభంగా ఉంటుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీలు సులువుగా ఈ పథకం లబ్ధిని పొందేలా చూస్తామని తెలిపారు. ఈ పథకంతో దేశవ్యాప్తంగా విద్యారంగంలో రీసెర్చ్, ఆవిష్కరణలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' విశేషాలు ఇవే..

వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ స్కీమ్ ద్వారా రీసెర్చ్ స్కాలర్‌లకు వనరులు మెరుగుపడనున్నాయి. దేశ విద్యారంగంలో పరిశోధన ఆధారిత సంస్కృతి పెంపొందుతుంది. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రయోగశాలలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడనుంది. ఇప్పటికే ఉన్న 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వంటి కార్యక్రమాలకు ఊతం ఇవ్వనుంది. వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ పథకం.. ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్‌తో పాటు స్వయంప్రతిపత్తి కలిగిన యూజీసీ ఇంటర్-యూనివర్సిటీ సెంటర్‌లతో సమన్వయం చేస్తారు. దీంతో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న 6,300 ఉన్నత విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలకు ప్రయోజనం చేకూరనుంది. దాదాపు 1.8 కోట్ల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతారని అంచనాగా ఉంది. వికసిత్ భారత్, జాతీయ విద్యా విధానం -2020, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ లక్ష్యాల సాధనలో ఉపయోగపడనుంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని విద్యార్థులు.. అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ఈ స్కీమ్ ద్వారా స్కాలర్ ప్రచురణలకు యాక్సెస్ లభిస్తుంది.

# మున్సిపల్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష..

మొదటి పేజి తరువాయి




సమీక్ష అనంతరం మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. అధికారులు ఏడు బృందాలుగా పది రాష్ట్రాల్లో పర్యటించి ఆయా చోట్ల పట్టణ ప్రణాళిక విభాగాల్లోని ఉత్తమ విధానాలను ఈ నివేదికలో పొందుపరిచారని చెప్పారు. ఐదు అంతస్తుల వరకూ నిర్మాణాలకు లైసెన్సుడ్ సర్వేయర్ ద్వారా అనుమతులిచ్చే కొత్త విధానాన్ని మొదటి సారి ప్రవేశపెట్టినట్లు మంత్రి తెలిపారు. దీని వల్ల 95 శాతం మంది ప్రజలకు అనుమతుల కోసం పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాల చుట్టూ తిరిగే బెడద తప్పుతుందన్నారు. భవనాలు, లేఅవుట్ల అనుమతులకు డిసెంబర్ 31 నుంచి సింగిల్ విండో విధానం అమలు చేయనున్నామని చెప్పారు. ఐదు అంతస్తుల భవనాలకు సంబంధించి సర్వేయర్‌లే స్వయంగా ప్లాన్ దరఖాస్తులను ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేసి రుసుము చెల్లించిన వెంటనే అనుమతులు వచ్చేలా ఏర్పాట్లు చేశామని, అయితే అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడితే సర్వేయర్ లైసెన్సు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు పెడతామన్నారు. రహదారుల విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారు అదే ప్రాంతంలో అదనపు అంతస్తులు నిర్మించుకోవడానికి ఇకపై టీడీఆర్ బాండు అవసరం లేదన్నారు. స్థలం కోల్పోయినట్లు అధికారుల ధ్రువీకరణ ఆధారంగా అనుమతిస్తారని చెప్పారు. వీరు వేరొక చోట చేపట్టే అదనపు అంతస్తుల నిర్మాణానికి టీడీఆర్ బాండు తప్పనిసరి అని తెలిపారు. 500 చదరపు అడుగులు దాటిన నివాస భవనాలకూ సెల్లార్ పార్కింగ్ అనుమతి ఇవ్వాలన్న ప్రతిపాదనలకు సీఎం ఆమోదించారని చెప్పారు. 120 మీటర్ల కంటే ఎత్తయిన భవనాల సెట్ బ్యాక్ పరిమితిని 20 మీటర్లకు కుదిస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎత్తయిన భవనాల్లో పార్కింగ్ పోడియాన్ని 5 అంతస్తుల వరకూ అనుమతించామన్నారు. పది అంతస్తుల కంటే ఎత్తయిన భవనాల్లో రిక్రియేషన్ కోసం ఒక అంతస్తు ఉండేలా అనుమతులు ఇవ్వాలన్న ప్రతిపాదనలనూ సీఎం ఆమోదించారని మంత్రి తెలిపారు. ఇక నుంచి లేఅవుట్లలో 9 మీటర్ల వెడల్పు రోడ్లు వదిలేలా వెసులుబాటు కల్పించామని తెలిపారు.

## ఏపీలో రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్... ఎవరికి ఛాన్స్...

మొదటి పేజి తరువాయి



**న్యూఢిల్లీ,:** ఇందులో భాగంగా... ఆంధ్రప్రదేశ్ కు మూడు, ఒడిశా, హర్యానా, బెంగాల్ రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్యలు.. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యం లో తాజాగా రాజ్యసభ ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఆంధ్రప్రదేశ్ లోని వైసీపీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. ఆంధ్రప్రదేశ్ తో సహా నాలుగు రాజ్యసభ ఉప ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్) షెడ్యూల్ విడుదల చేసింది. ఇందులో భాగంగా... ఆంధ్రప్రదేశ్ కు మూడు, ఒడిశా, హర్యానా, బెంగాల్ రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ డిసెంబర్ 3న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 10ని నామినేషన్ల స్వీకరణకు తుది గడువుగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇక డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరగనుండగా.. 13వ తేదీ వరకూ ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరగనుండగా.. అదే రోజు 5 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని ఈసీ తెలిపింది. కాగా... ఏపీ నుంచి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్యలు రాజీనామాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఏపీ నుంచి రాజ్యసభ్యులుగా ఎవరికి ఛాన్స్ ఇవ్వబోతున్నారనేది ఆసక్తిగా మారింది. మరోవైపు ఏపీలో ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం శూన్యంగా ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా పెద్దల సభలో పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. అయితే.. కూటమికి మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్న నేపథ్యంలో.. ఈ మూడు స్థానాలు వారికే దక్కే అవకాశం ఉంది. అయితే... ఈ మూడు స్థానాలు కూటమిలోని మూడు పార్టీలూ ఎలా పంచుకుంటాయనేది ఆసక్తిగా మారింది. వీటిలో మూడు పార్టీలూ చెరొకటి తీసుకుంటాయా.. లేక, వేరే రకంగా పంపకాలు జరగబోతున్నాయా అనేది వేచి చూడాలి!

## జనవరి 10 నుంచి 19 వరకూ
## తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం

మొదటి పేజి తరువాయి



**అమరావతి,:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకూ పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక అన్నమయ్య భవనంలో టీటీడీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం ఆయన సమావేశమై వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్షించారు. వైకుంఠ ఏకాదశికి నలభై రోజులు మాత్రమే ఉండటంతో సన్నద్ధం కావాలని ఆయా శాఖల అధికారులందరినీ ఆదేశించారు. వైకుంఠ ద్వార దర్శనాల్లో సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన సమయం కల్పించేలా జారీ చేయాల్సిన టికెట్ల కోటా, ఇతర అంశాలపై రెండు వారాల్లో మరో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వైకుంఠ ఏకాదశికి సరిపోయే పూల అలంకరణలు, వసతి, శ్రీవారి సేవకులు, స్కౌట్‌లను నియమించడం, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, ఇతర అంశాలపై కూడా ఆయన చర్చించారు. వైకుంఠ ఏకాదశి పది రోజుల్లో ప్రోటోకాల్ విఐపీలు మినహా ఇతర వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకూ పది రోజుల పాటు చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆర్మీ, ఎన్ఆర్ఐ దర్శనాలు, ఇతర ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు వెల్లడించారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో పది రోజుల పాటు ఉదయం 5 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకూ అన్నప్రసాదం పంపిణీ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్‌వో శ్రీధర్, సీఈ సత్యనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిట్టి నాయుడి చిప్ దొబ్బినట్లు ఉంది..

మొదటి పేజి తరువాయి



నిన్న ఆయన మాట్లాడిన మాటలు విన్న తర్వాత చిట్టినాయుడును చిప్ దొబ్బినట్లు అనిపించిందని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మేము అదానీకి ప్రాజెక్టులు ఇచ్చామంటాడు. ఎంపీగా కూడా పనిచేసిన ఈయన జాతీయ రహదారుల ప్రాజెక్టులు మేము ఇచ్చామంటున్నాడని మండిపడ్డారు. ప్రజలను తక్కువ అంచనా వేస్తూ వాళ్లను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగా ఇంత తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ చెప్పే వాటిని ప్రజలు నమ్మరని.. మీడియా ఎవ్వరూ కూడా నమ్మరని స్పష్టం చేశారు. రక్షణ శాఖకు ఇచ్చిన ప్రాజెక్టులు మేము ఇచ్చామంటాడు.. రక్షణ శాఖ మా చేతిలో ఉంటుందా? మరీ రాజ్ నాథ్ సింగ్ గారు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. విద్యుత్ ప్రాజెక్ట్ కూడా కేంద్రం ఇచ్చిందే. ఇంత తెలివితక్కువగా మాట్లాడితే ఏం అనుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చెప్పే అబద్ధాలను మీడియా మిత్రులు కూడా ప్రశ్నించాలని కేటీఆర్ సూచించారు. డ్రైపోర్ట్ కూడా కేంద్ర, రాష్ట్రానికి సంబంధించిన అంశమని.. కేంద్రం పర్మిషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. దాన్ని కూడా తాము ఎవరికీ ఇవ్వలేదని.. కానీ ఇచ్చినట్లు చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిట్టి నాయుడుకు ఏమీ తెలియదని.. ఎవరన్న చెప్పినా వినడని అన్నారు. ఆయనకో మూరు?డు అని ఎద్దేవా చేశారు. మైక్రోసాఫ్ట్ నుంచి రెండు దశల్లో ఒకసారి రూ. 15 వేల కోట్లు. రెండోసారి రూ. 16 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని కేటీఆర్ తెలిపారు. కానీ ఈ ముఖ్యమంత్రి మాత్రం అది అదానీ డేటా సెంటర్ అని రిలీజ్ చేశాడని మండిపడ్డారు. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ పెట్టుబడిని అదానీ డేటా సెంటర్ అని తప్పుడు ప్రచారం చేశాడని అన్నారు. నీకు సబ్జెక్ట్ తెలియక ఏదీ పడితే అది మాట్లాడితే రాష్ట్ర గౌరవం మంటకలుస్తుందని రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం చేశారు. గతంలో కూడా విప్రో ఛైర్మన్ సత్య నాదెళ్ల అంటూ నవ్వుల పాలు అయ్యాడని గుర్తు చేశారు. మైక్రోసాఫ్ట్ వచ్చాక ఆమెజాన్ వచ్చిందని.. ఆమెజాన్ రూ. 36 వేల కోట్లు పెట్టుబడులు పెట్టిందని తెలిపారు. మొత్తం రూ. 67 వేల కోట్ల విదేశీ పెట్టుబడులను తామే తీసుకొచ్చామని స్పష్టం చేశారు. నేను అదానీని కలిశాను అని రేవంత్ రెడ్డి ఫోటో రిలీజ్ చేశాడని కేటీఆర్ తెలిపారు. బరాబర్ దావోస్‌లో కలిశానని.. ఆ ఫోటోను నేనే నా ట్విట్టర్‌లో పెట్టానని స్పష్టం చేశారు. నీలాగా ఇంటికి పిలిపించుకుని నాలుగు గంటలు రహస్యంగా కలవలేదని తెలిపారు. కోహినూర్ హోటల్‌లో కాళ్లు పట్టుకోలేదని అన్నారు. నాకు నీలాగా లుచ్చా పనులు చేసే అలవాటు లేదని పేర్కొన్నారు. ఏదీ చేసిన బజాప్తా చేస్తానని చెప్పారు. అదానీ మేము అసలు ఎంకరేజ్ చేయలేదని స్పష్టం చేశారు. నీ లెక్క లుచ్చా పనులు చేసే.. ఆయన కాళ్లు ఒత్తుకుంటూ ఉండే అలవాటు నాది కాదని రేవంత్‌పై మండిపడ్డారు. ఫ్రస్టేషన్‌లో నన్ను తిడుతున్నావ్ సరే నాకు ఏమీ ఫరక్ పడదు. ప్రశ్నిస్తే నేను సైకోనా అని ప్రశ్నించారు. కొండారెడ్డి పల్లిలో నీ కోసం పనిచేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమయ్యావ్. మరి నువ్వు శాడిస్ట్ వా అని అన్నారు. నువ్వు తప్పు చేసి మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్న శాడిస్ట్ ముఖ్యమంత్రివి అని మండిపడ్డారు. ఏం చేస్తావో చేసుకో.. నీకు భయపడేవాళ్లం కాదని స్పష్టం చేశారు.

# ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు ముద్దు!

మొదటి పేజి తరువాయి



ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 11 స్థానాలకు పరిమితం అయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో ఇప్పటికీ ఈవీఎంలను తప్పుబడుతున్న వైసీపీ నేతలు, కార్యకర్తలు పుష్కలంగా ఉన్నారనే సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఇప్పటికే జగన్.. నర్మగర్భ వ్యాఖ్యలు చేస్తుండటం గమనార్హం! గత ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయంలో ఈవీఎంల పాత్ర కూడా ఉందనేది ఆ పార్టీలో ఓ వర్గం బలంగా భావిస్తోంది. ఇటీవల మాజీ మంత్రి రోజా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు! ఈ నేపథ్యంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈవీఎంలపై అనుమానాలు, బ్యాలెట్ పేపర్ల ఆవశ్యకతపై ఎక్స్ వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదలైనప్పటి నుంచీ ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు స్పందిస్తున్న జగన్.. ఇటీవల హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పుడు కూడా ఇదే రకమైన అభిప్రాయంతో ట్వీట్ చేశారు! ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి ఈ విషయాని ప్రస్థావించారు. భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందులో భాగంగా... ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యానికి ములస్తంభం అని.. దేశ వ్యాప్తంగా ఈవీఎంల పనితీరుపై దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొందని.. వాటి పనితీరుపై అనేక అనుమానాలున్నాయని అన్నారు!ప్రపంచ వ్యాప్తంగా మెజారిటీ దేశాల్లో బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు జరుగుతున్నాయని.. ఈ నేపథ్యంలో మన దేశంలో కూడా అదే పద్ధతిలో ఎన్నికలకు ఎందుకు వెళ్లకూడదని మనల్ని మనం ప్రశ్నించుకోవాలని జగన్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉండటమే కాదు.. అభివృద్ధి చెందేలా ఉండాలని ఆయన తెలిపారు. దేశంలో అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కు అయిన వాక్ స్వాతంత్ర్యాన్ని అణిచివేయడానికి దూకుడుగా ప్రయత్నించడం.. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించిన పవిత్రమైన రోజున.. మనల్ని ఏకీకృత, సమాన భారతదేశం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకులకు నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. దీంతో.. మరోసారి ఈవీఎంలపై అనుమానాలు, బ్యాలెట్ పేపర్ల ఆవశ్యకతపై జగన్ చర్చ లేవనెత్తినట్లయ్యిందని అంటున్నారు. అయితే... పోటీ చేసిన దాదాపు చాలా చోట్ల ప్రత్యర్థులకు ప్రతిపక్ష హోదాకు అవకాశం లేకుండా.. వార్ వన్ సైడ్ అన్నట్లుగా దూసుకుపోతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందుకు అంగీకరించడం లేదని అంటున్నారు!

# హైదరాబాద్‌లో మరో భారీ పెట్టుబడి.. వేలాది ఉద్యోగాలు..

మొదటి పేజి తరువాయి



రూ. 250 కోట్లతో రాష్ట్రంలో కొత్త తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన ఈ సంస్థ, ఇప్పటికే ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. అంబర్-రెసోజెట్ పరిశ్రమ ఎలక్ట్రానిక్ విడి భాగాల తయారీదారుగా దేశవ్యాప్తంగా పేరుపొందింది. రూమ్ ఏసీలు, వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్లు వంటి పరికరాలకు ఈ సంస్థ ప్రముఖ ప్రమోటర్‌గా గా ఉంది. హైదరాబాద్‌ను ఈ పరిశ్రమ కొత్త ప్రాజెక్ట్‌కు డెస్టినేషన్ గా ఎంచుకోవడం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఈ ప్లాంట్ ఏర్పాటుతో వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ సంస్థ ఏర్పాటుతో ప్రత్యక్షంగా వెయ్యి మందికి పైగా ఉద్యోగాలు లభించనున్నాయని ప్రభుత్వం చెబుతోంది. కంపెనీకి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం నుంచి అందిస్తామని పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు ఉత్పత్తి కేంద్రం కూడా త్వరలో హైదరాబాద్‌లో ఏర్పాటు కానుంది. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్లు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు అవసరమైన ఎయిర్ కండిషనింగ్ పరికరాల తయారీలో ఈ సంస్థకు ప్రత్యేక స్థానం ఉందని మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ ప్రాజెక్ట్ మరింత పరిశ్రమలను ఆకర్షించే దిశగా ప్రోత్సాహకరంగా నిలుస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్ గ్రహానికి నివా ళులర్పించిన కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది - వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు కనిగిరి వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కనిగిరి వైసీపీ పార్టీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ముందుగా పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి దద్దాల మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనము అనుభవిస్తున్న స్వాతంత్రం అని అన్నారు మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం తో నేడు బడుగు బలహీన వర్గాల ఉన్నతికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. అలానే గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అం దిందని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తూనరని, కూటమి ప్రభుత్వం భారత రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య పరిపాలనలో ఇలాంటివి మంచివి కాదని కూటమి ప్రభుత్వం ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఆలోచన చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,జడ్పిటిసి కస్తూర్ రెడ్డి,జడ్పిటిసి ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం,మాజీ ఏఎంసి చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు,ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, మాజీ సింగిల్ విండో చైర్మన్ సురసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కనిగిరి వార్డ్ సభ్యులు దేవకి రాజీవ్,శ్రీరామ్ సతీష్, పిసిపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రారెడ్డి, మారెళ్ళ సర్పంచి వెంకటరావు, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, పులి వెంకటేశ్వర రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిఎస్పురం మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య,హనుమంతులపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి,సర్పంచి భవనం కృష్ణారెడ్డి,హాజీపురం కన్వీనర్ చిట్యాల నాగార్జునరెడ్డి, నారాయణ,గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు, సర్పంచి దమ్ము కేశవులు, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎస్సీ నాయకులు తాతపూడి నాని, గంజి రవీంద్ర రెడ్డి,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల్ రెడ్డి,ప్రకాశం,ప్రముఖ కాంట్రాక్టర్ తూము కృష్ణారెడ్డి,వైసిపియూత్ అధ్యక్షులు రసూల్,టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతగుంట్ల కిషోర్, హెచ్ఎంపాడు నాయకులు గొబ్బిళ్ళ శీను,ప్రచార కమిటీ నాయకులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,సంగటి మహేందర్ రెడ్డి, మహిళా నాయకులు నాగమణి, షకీలా బేగం, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం పోలీస్ స్టేషన్ని సందర్శించిన హెూంశాఖ మంత్రి అనిత





దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య, (శుభోదయం న్యూస్ ) : పీఎస్ లో సీసీ కెమెరాల నిర్వహణ వివరాలు తెలుసుకున్న అనిత శ్రీశైలం ఘాట్ రోడ్‌లో ట్రాఫిక్ సమస్యను అనిత దృష్టికి తెచ్చిన పోలీసులు. మహాశివరాత్రిలోపు ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని అనిత ఆదేశం.శ్రీశైలం ఘాట్ రోడ్ పరిస్థితిపై సర్వే చేయించాలని సూచించిన అనిత - ట్రాఫిక్ సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్న హెూంమంత్రి వంగలపూడి అనిత...!! శ్రీశైలం నుండి అమరావతి వెళుతున్నహెూం మంత్రి వంగలపూడి అనిత మేడమ్ ను దోర్నాలలో దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి మరియ తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ మైనారటి సెల్ ఉపాధ్యక్షలు.షేక్ సమ్మద్ భాషా మరియు దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.

## కట్నం తీసుకున్న ఇచ్చినా నేరమే.మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె. భరత్ చంద్ర



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కట్నం తీసుకున్న ఇచ్చినా నేరమేనని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి కె. భరత్ చంద్ర అన్నారు.మంగళవారం రాజ్యాంగం దినోత్సవం, వరకట్నం వ్యతిరేక దినోత్సవం,న్యాయ దినోత్సవం పురస్కరించుకొని కనిగిరి పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక గొప్ప గ్రంధమని, రాజ్యాంగం ముఖ్య ఉద్దేశ్యం




సమానత్వమని, ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలన్నారు.కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతీ పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత పై వివరించారు.న్యాయాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరపై ఉన్నదని అన్నారు.రాజ్యాంగ పీఠకపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బాలికా విద్యా,వరకట్నం నిషేధ చట్టం,న్యాయ సేవలపై అవగాహన కలిగించారు.కట్నం ఇవ్వబొమని బాలికలు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్,కనిగిరి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ టి శ్రీరామ్,న్యాయవాది పాశం పిచ్చయ్య,,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేశ్వర్లు కోర్టు సిబ్బంది,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్ నవ కుమార్ పాల్గొన్నారు.

## స్వీట్ కార?నాలు మరియు బేకరీ షాపులు తనిఖీ చేసిన మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్





కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ (శుభోదయం న్యూస్): బేకరీలల్లో, స్వీట్ కార?ణాల్లో యదేచ్ఛగా రంగులతో కూడిన నాసిరకం ఆహారం, పదార్థాలు ప్రజలకు అందజేసినట్లయితే ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ గారి ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని పలు స్వీట్స్ ,బేకరీషాపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో రంగులతో కూడిన, శుభ్రత లేని ఆహార పదార్థాలు తిని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని,ఆహార పదార్థాల్లో కల్తీ జరిగినట్లయితే ప్రయోగశాలకు పంపించి పరీక్షలు చేయడం జరుగుతుందని యజమానులుకు సూచించారు.ఆహార పదార్థాల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించనట్లయితే ప్రభుత్వ పరంగా చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బేకరీ మరియు స్వీట్ షాపుల యజమానులు తెలియచేశారు.ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించినట్లయితే ప్రభుత్వపరమైన చర్యలు తీసుకొని జరిమానా విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సర్కారు బడికి నిర్లక్ష్యపు చెదలు... అటకెక్కిన చదువులు సరస్వతి గుడిలో సమస్యలు.




ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): ఒకప్పుడు విద్యార్థులెందరికో ఆశ్రయాణనిచ్చి ఉన్నతమైన భవిష్యత్ అందించిన చారిత్రక నేపథ్యంకలిగిన పుల్లల చెరువు మండలంలోని పిడికిటివాని పల్లి ఉన్నత పాఠశాల నేడు కనీస విద్యాభోధన కొరవడిందని విమర్శలు ఉన్నాయి.6వ తరగతి నుండి పదో తరగతి వరకూ ఇక్కడ తరగతులు జరుగుతాయి.ఒకప్పుడు ఈ పాఠశాల ఎన్నో పాఠశాలలకు ఆదర్శంగా నిలిచి ఉత్తమ విద్యాబోధన అంకింతభావంతో కూడిన సిబ్బంది ఇక్కడ ఉండేవారు.ఈ పాఠశాల స్థలాన్ని స్థానికులే విరాళంగా ఇచ్చి తమ ధాత్రుత్వాన్ని చాటుకున్నారు.విశాలమైన క్రీడా మైదానం,తరగతి గదులు సమకూరాయి.ఫలితాలు,విద్యార్థుల్లో అభ్యసన స్థాయి మెరుగ్గా ఉండేవి.ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి వారి విద్యార్థులను ఉన్నతంగాతయారు చేశారు.కానీ ప్రస్తుతం ఆ శాఖధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సక్రమంగా బోధన సాగడం లేదని ఆరోపణలు ఉన్నాయి.మధ్యాహ్నం భోజనపథకం నిర్వహణ సక్రమంగా లేదని తెలుస్తోంది.నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వం లక్షల రూపాయలను మంజూరు చేసి మరుగుదొడ్లు,విద్యుత్ సౌకర్యం,అదనపు తరగతి గదులు,ప్రహరీ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసినా నాణ్యతా లోపాలతో నాశిరకంగా మారి ప్రయోజనకరంగా లేవని పలువురు అంటున్నారు.మరుగుదొడ్లు ప్రస్తుతం నిరూపయోగంగా మారగా బాలికలు,సిబ్బంది ఆరుబయటకు వెళ్తున్న పరిస్థితులు నెలకొన్నాయని తెలుస్తోంది.దాతలు సమకూర్చిన దేశ నాయకుల విగ్రహాలకు రక్షణ లేకపోగా మందుబాబుల ఆగడాలకు దేశనాయకుల విగ్రహాలు రూపాల్లేకుండా తయారయ్యాయి.రాత్రివేళ ఈ పాఠశాల మందుబాబులకు అడ్డాగా మారింది.పర్యవేక్షణ చేయాల్సిన ఆ పాఠశాల సిబ్బంది అసలు పట్టించుకోవడం లేదని అంటున్నారు.ఇక బోధన నామమాత్రంగానే సాగుతుందని ఫలితంగా విద్యార్థుల్లో ఆశించే ప్రమాణాలు లేవని తల్లిదండ్రులు వాపో తున్నారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించి గాడి తాప్పిన ఈ పాఠశాల సిబ్బందిని గాడిలో పెట్టి నాడు నేడు నిధుల వినియోగంపై విచారణ జరిపించి,పాఠశాలలో ఉన్న సౌకర్యాలు వినియోగపడేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శానంపూడి మరియు మూలగుంటపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం...



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య ( శుభోదయం న్యూస్ ):-సింగరాయకొండ మండలం శానంపూడి మరియు మూలగుంటపాడు గ్రామాల్లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్యహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలుకులు (రె ) ఈ. నిర్మలకుమారి, మండల వ్యవసాయ అధికారి, వి ఏ ఏ, మరియు రైతులు పాల్గొన్నారు.సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ వరి నారుమాళ్ళ లో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు గురుంచి తెలియజేసినారు. మినుములో ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు గురుంచి తెలియజేసినారు. మండల వ్యవసాయఅధికారి మాట్లాడుతూ రబీ లో ప్రధాన పంట వేసిన తర్వాత తప్పకుండా పంట నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు. వరి పంటకు ఇన్సూరెన్సు చేయించుకోవటానికి డిసెంబర్ 31 వరకు గడువు ఉందని తెలియజేసినారు.

## సింగరాయకొండ లో మాగుంట సుబ్బరామి రెడ్డి గారి 77వ జయంతి వేడుకలు




సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య( శుభోదయం న్యూస్ ):-మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తి శేషులు మాగుంట సుబ్బరామి రెడ్డి గారి 77వ జయంతి వేడుకలు సింగరాయకొండ లో నిర్వహించారు. విగ్రహాలకి పూలమాలలు వేశారు అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ నేతలు షేక్ నాసీర్, సన్నెబోయిన శ్రీనివాసులు (నాయుడు), వేల్పుల సింగయ్య ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, షేక్ సలీమ్ భాష మరియు తదితరులు ఉన్నారు.

## 75వ రాజ్యాంగ దినోత్సవం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తో కలిసి యర్రగొండపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దోర్నాల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఘంటా రమణారెడ్డి మరియు దోర్నాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## టంగుటూరులో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి




టంగుటూరు, మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) : టంగుటూరులోని కాలేజీ రోడ్డులో నివాసం ఉంటున్న మహిళ మృతి కలకలం రేపింది. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం కాలేజీ రోడ్ లో నివాసం ఉంటున్న బొడ్డపాటి హైమావతి (41) భర్త రంగారెడ్డి అనుమానాస్పద స్థితిలో మృదేహాన్ని కనుగొనడం జరిగిందన్నారు. ఆమె భర్త శ్రీ సిటీలో పనిచేస్తున్నారని దర్యాప్తులో తెలిసిందన్నారు. ఆదివారం రాత్రి ఇక్కడనుండి శ్రీ సిటీకి బయలుదేరి వెళ్లారని ఆమె భర్త



తెలిపారన్నారు. తరువాత రోజు నుండి బయట తాళం వేసి ఉందని బయటకు వెళ్లిపోయిందని అనుకున్నారని ఈరోజు వారి మరిది తాళం బ్రేక్ చేశారని తలుపు తీసి చూడగా లోపల గాయాలతో మృతదేహం కనిపించిందన్నారు. ఎందుకు జరిగింది ఎలా జరిగింది అనేది పూర్తి సమాచారం లేదన్నారు. క్లూస్ టీం డాగ్ స్క్వాడ్లను పిలిపించి సమాచారం సేకరించడం జరిగిందన్నారు. విచారణ తర్వాత పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. కేసు రిజిస్ట్రేషన్ చేసి సింగరాయకొండ సిఐ హజ రత్తయ్య ఎస్సై నాగమల్లేశ్వరరావు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు విలేకరులకు తెలియజేయడం జరిగింది.

## పెంట్రాల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



లింగసముద్రం, రిపోర్ట్ కే సురేష్ (శుభోదయం న్యూస్ ):లింగసముద్రం మండలంలోని పెంట్రాల పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ మాట్లాడుతూ వరి నాటే ముందు చివరి దుక్కిలో యూరియా 50 కేజీలు సింగిల్ సూపర్ ఫాస్పేట్ 150 కేజీలు లేదా డిఏపి 50 కేజీలు మారేట్ ఆఫ్ పొటాష్ 30 కేజీలు వేసుకోవాలన్నారు. ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లకు చొప్పున కాలిబాటలు తీసుకోవాలని సూచించారు రానున్న మూడు రోజులకు పాటు దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందువల్ల ప్రస్తుతం వరిసాగు చేసే రైతులు ఈనెల 26 27 28 తేదీల్లో వరి నాట్లు వేయడం వాయిదా వేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పశు వైద్య సహాయకులు సన్నీ గ్రామ వ్యవసాయ సహాయకురాలు రేణుక గ్రామ రైతులు పాల్గొన్నారు.

## లింగసముద్రం గ్రామపంచాయతీలో భారత రాజ్యాంగ దినోత్సవం




లింగసముద్రం, రిపోర్ట్ కే సురేష్ (శుభోదయం న్యూస్ ): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగసముద్ర గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు 1949 నవంబర్ 26న రాజ్యాంగం ముసాయిదా ఈ రాజ్యాంగాన్ని కాపాడవలసిన భారత ప్రభుత్వం మీద కాకుండా మనందరి బాధ్యతగా తీసుకోవాలని ఎక్స్ ఎంపీపీ పూరిమెట్ల బాలకోటయ్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పులి పెదరాగవులు మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి మాధవరావు పిడిఎస్యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాగర్ గోగుల చిన్న అంజయ్య పూరిమెట్ల బాలు సుబ్బారావు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యతకు ఆయుధం.. 75 ఏళ్ల రాజ్యాంగం




రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) : ప్రజాస్వామ్య, గణతంత్ర సూత్రాల ఆధారంగా రూపకల్పన చేసిన మన రాజ్యాంగం దేశ సమైక్యతకు ఆయుధంగా నిలిచిందని వై ఆర్ ఎస్ హై స్కూల్ కరస్పాండెంట్, మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఏచూరి వెంకట సైదయ్య అన్నారు. స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ మోహన్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వీధుల గుండా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుతామని రాజ్యాంగ పీఠిక చదువుతూ ప్రమాణం చేశారు. ర్యాలీలో పాల్గొన్న వెంకట సైదయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ను ప్రపంచంలో ప్రత్యేకంగా నిలపడానికి ప్రధాన కారణం రాజ్యాంగమే అన్నారు. సమాజానికి రాజ్యాంగం మూల స్తంభం వంటిదని కొనియాడుతూ రాజ్యాంగ మార్గ నిర్దేశకులు, రాజ్యాంగ రచనా భాగస్వామ్యులను స్మరించుకోవడం మన విధి అన్నారు. ఎంపీడీవో సరోజినీ దేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మకమైన లిఖిత పవిత్ర గ్రంథం గా పేర్కొన్నారు. కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త బిఆర్ అంబేద్కర్ పూర్తి సమయాన్ని, మేధస్సును రాజ్యాంగ రచన పై కేంద్రీకరించి తన ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి రాజ్యాంగ రచనలో దాదాపు మూడేళ్లు అవిశ్రాంతంగా శ్రమించారన్నారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ చెందాలన్నదే రాజ్యాంగ లక్ష్యమని, భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశాన్ని సమైక్యంగా ఉంచడం రాజ్యాంగం తోనే సాధ్యమైందన్నారు. భారతదేశం ఊపిరి, గౌరవం, ఉనికి నిక్షిప్తమైన రాజ్యాంగాన్ని ఓటు హక్కు ద్వారా కాపాడుకోగలుగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగమేఈ దేశ ప్రజలకు రక్ష



మాచర్ల, నియోజకవర్గ ఇన్చార్జ్ - వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్):75వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంగళవారందళిత బహుజన సంక్షేమ సేవా సంఘం, ఆధ్వర్యంలో పల్నాడుజిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్కు నందు డాక్టర్బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనసాగిస్తాం అంబేద్కర్ ఆశయాలను,భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడం జరిగింది.ఈసందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘంరాష్ట్ర అధ్యక్షులుకుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగమే ఈ దేశ ప్రజలకు రక్ష అని 1949 నవంబర్ 26న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ కమిటీ చైర్మన్ గా రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ను అందించి ఆమోదింప చేసిన రోజును భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటారని, భారతదేశం నవంబర్ 26న అధికారికంగా ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని ,భారత రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశం భారతదేశంలోని అన్ని మతాల వారికి జాతులు వారికి వర్గాల వారికి కులాల వారికి స్వేచ్ఛ సమానత్వం ప్రజలందరికీ సమాన హక్కులు సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాలు భారత రాజ్యాంగం కల్పించిందని ప్రభుత్వాలు, పాలకులు, ప్రజా ప్రతినిధులు భారత రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు.ఈసందర్భంగా బహుజన సమాజ్ పార్టీ గురజాల డివిజన్ ఇన్చార్జి గురజాల అప్పారావు మాట్లాడుతూ కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని రాజ్యాంగంలో ఉన్న హక్కులను ప్రతి ఒక్క పౌరుడు ఉపయోగించుకోవాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 బీసీల కోసం మొట్టమొదటగా రాజ్యాంగంలో పొందుపరచటం హర్షనియమని అన్నారు.ఎం సిపిఐ యూ డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరావు మాట్లాడుతూ ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఒక భారతీయుడిగా గర్వంగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయనప్పుడు ప్రతి ఒక్క పౌరుడు పోరాటాలకు ముందుకు వచ్చి రాజ్యాంగాన్ని సరైన రీతిలో అమలు పరచడం కొరకు ఉద్యమించాలన్నారు. ఈకార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాదు బహుజన సమాజ్ పార్టీ గురజాల డివిజన్ ఇన్చార్జి గురజాల అప్పారావు ఎం సి పి ఐ యు డివిజన్ కార్యదర్శిఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి.



నరసరావుపేట,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్) : ఓటరు జాబితాను దోషరహితగా రూపొందించడంలో సంబంధిత అధికారులు దృష్టి సారించాలని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా అబ్జర్వర్సూర్య కుమారి అన్నారు. మంగళవార స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబుతో కలిసి ఎస్ ఎస్ ఆర్ 2025 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ఈఆర్ఓలు, నోడల్అధికారులతో సూర్య కుమారి సమీక్షించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కు ఓటర్ల జాబితా ఎంతో కీలకమైనదని అటువంటి జాబితా రూపకల్పనలో ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు పకడ్బందీగా ఓటర్ల జాబితా స్క్రూటిని చేయాలన్నారు. రానున్న నెల రోజుల సమయంలో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బిఎల్ఓ లతో ఇఆర్ఓలు సమావేశం నిర్వహించాలని చెప్పారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబిత రూపకల్పనకు బిఎల్ఓల సేవలను వినియోగించు కోవాలన్నారు. జిల్లాలో 18-20 సంవత్సరాల వయస్సు కలిగిన యువత ను ముఖ్యంగా డిగ్రీ కళాశాల విద్యార్థు లను నూతన ఓటర్లుగా చర్పించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఓటర్ల జాబితా లో లాజికల్, డెమోగ్రాఫికల్ పొరపాట్లు ఉంటే వాటిని పూర్తిస్థాయిలో సవరించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా కార్యక్రమంలో ఓటర్ల తొలగింపు సమయంలో ఒకటికి రెండుసార్లు క్షుణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితా తయారీ సమయంలో ఇపి రేషియో, జండర్ రేషియో అంశాల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించుకోవాలన్నారు. ఓటరుగా నమోదు, సవరణకు అర్హులైన వారు ఎవరైనా సరే ఫారం 6, 7, 8 ధరఖాస్తు ఫారాలను భర్తీ చేసి అందజేయాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయపక్షాల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడూతూ జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా అంశాలను వివరించారు. జిల్లాలో ఒక పార్లమెంట్ నియోజకవర్గం, 7 అసెంబ్లీ నియోజవర్గాలులో ఓటరు జాబితా కు సంబంధించి అక్టోబరు 29 నాటికి 17,35 365 మంది ఓటర్లుగానమోదైవుందన్నారు. వారిలో 8,46,793 మంది పురుషులు ఉండగా 8,88,385 మంది మహిళలు, 187 మంది ఇతరులు ఉన్నారన్నారు. జిల్లాలో 1932 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వాటన్నింటిని పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణలో భాగంగా నవంబర్ మాసంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. డిశంబరు 24 నాటికి క్లెయిమ్ లు అభ్యంతరాలను పరిష్కరించడం పూర్తిచేస్తామన్నారు. తుది జాబితాను 2025 జనవరి 6 వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో తీసుకున్న ప్రత్యేక కార్యక్రమాలు ద్వార 18-19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేస్తున్నా మన్నారు.

## మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం. సి.ఐ రమేష్




చిలకలూరిపేట,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ సి.ఐ పి. రమేశ్ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణ గురించి, డ్రగ్స్, మత్తు పదార్థాల నియంత్రణ గురించి అవగాహన కల్పించే క్రమంలో భాగంగా పట్టణంలో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రహంతుల్లా , శివ రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దర్యాప్తులో ఉన్న చోరీ కేసులను చేధించాలి విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్



స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) : విజయనగరం జిల్లా:వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ నవంబరు 26న రేగిడి ఆమదాలవలస పోలీసు స్టేషను సందర్శించి, స్టేషను పరిసరాలు, లాకప్ సెల్స్, ప్రాపర్టీ రూంను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరిశీలించారు.ఈ సందర్భంగా వృద్దులు, మహిళలకు జిల్లా ఎస్పీ దుప్పట్లు, చీరలు పంపిణీ చేసారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మహిళా సంరక్షణ పోలీసులు, పోలీసు సిబ్బందితో మమేకమై, వారికి దత్తతగా అప్పగించిన గ్రామాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, భూతగదాలు, గొడవలు, వివిధ రాజకీయ పార్టీల వైరంలు, పాత నేరస్తులు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల పేర్లు, గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగం గురించి సమాచారం సేకరించి, ఉన్నతాధికారులకు అందజేయాలన్నారు. ప్రతీ వారం విధిగా దత్తత గ్రామాల్లో పోలీసులు సందర్శించాలని ఆదేశించారు.ప్రజలకు క్షేత్ర స్థాయిలో డిజిటల్ అరెస్టు, ఇతర సైబరు మోసాల పట్ల అవగాహన కల్పించాలని, ఏదైనా సైబరు మోసానికి గురైతే 1930కు ఫిర్యాదు చేయాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు సిబ్బంది, మహిళా సంరక్షణ పోలీసులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.పోలీసు సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలని, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను ప్రజలు, విద్యార్దులకు "సంకల్పం" కార్యక్రమంతో అవగాహన కల్పించాలని ఆదేశించారు.దర్యాప్తులో ఉన్న చోరీ కేసులను చేధించుటపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, దొంగతనాలకు పాల్పడిన నిందితులను అరెస్టు చేసి, చోరీ సొత్తు రికవరీ చెయ్యాలని ఆర్.ఎ.వలస ఎస్సైని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాల ఏర్పాటులో స్థానిక వ్యాపారులు, ప్రజలు, ఎం ఎస్ పి ల సహకారం తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద కాషనరీ బోర్డులను, స్టాపర్స్, లైటింగ్ ఏర్పాటు చేసి, ప్రమాదల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.అనంతరం, పోలీసు స్టేషనులో నమోదై, దర్యాప్తులో ఉన్న కేసులు, వివిధ న్యాయ స్థానాల్లో ట్రయల్స్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సిడీ ఫైల్స్ ను జిల్లా ఎస్పీ పరిశీలించి, కేసుల దర్యాప్తు పూర్తి చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేసారు.స్టేషను పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణకు ఇన్ఫార్మర్ వ్యవస్థను మెరుగుపర్చుకోవాలని, సమాచార సేకరణకు ఎం ఎస్ పి, దత్తత గ్రామ పోలీసుల సేవలను సమర్ధవంతంగా వినియోగించు కోవాలన్నారు.వివిధ స్టేషన్ రికార్డ్స్, జనరల్ డైరీ, పార్టు 1-5 రికార్డ్స్, హిస్టరీ షీట్స్, ప్రాసెస్ రిజిష్టరు, ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్, కె డి చెక్ రిజిష్టరు, క్రైమ్ చార్ట్, క్రైమ్ అబ్స్ట్రాక్ట్, బీట్ బుక్స్ లను జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన ఇద్దరు మహిళా సంరక్షణ పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించి, బహుమతులను ప్రదానం చేశారు.ఈ వార్షిక తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్ర రావు, ఎస్బి సిఐ ఏవి లీలారావు, ఆర్.ఎ.వలస ఎస్సై నీలావతి, సంతకవిటి ఎస్సై ఆర్.గోపాలరావు, మరియు ఇతర పోలీసు అధికారులు, ఎం ఎస్ పి లు, దత్తత పోలీసులు పాల్గొన్నారు.

## విజయవాడ సబ్ కలెక్టర్ ని కలసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు గొల్లపూడిలోని రైతుల సమస్యలపై విజ్ఞప్తి



ఎన్టీఆర్ జిల్లా: (శుభోదయం న్యూస్) : విజయవాడ సబ్ కలెక్టర్ కావూరి చైతన్య ని మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గొల్లపూడి గ్రామానికి చెందిన రైతులతో కల్సి సబ్ కలెక్టర్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రైతులకు సంబంధించిన పలు సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులతో పాటు గొల్లపూడి చెందిన రైతులు సోదరులు పాల్గొన్నారు.

## వంద రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల బీమా



సిద్దవటం, నవంబర్ 26(శుభోదయం న్యూస్):టిడిపి పార్టీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుందని అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని నిర్ణయంతో కష్టపడిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం కోసం రూ.100 రూపాయలతో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు. రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని బొగ్గిడివారి పల్లె పంచాయతీ నిర్మలగిరి కాలనీలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని అందుకోసమే కార్యకర్తల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు.అలాగే ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తలకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల రూపాయలు తక్షణసాయంగా తెలుగుదేశం పార్టీ ఇచ్చేలా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో ఆలోచించి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగిన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపిఅధికార ప్రతినిధి కడితం రామ్మోహన్ నాయుడు,టిడిపి నేత కాడే చెంచయ్య నాయుడు,టిడిపి యువనేత బాలకృష్ణ,కుంభగిరి నరసయ్య,కుంభగిరి పెంచలయ్య,హుస్సేన్,చిన్న గంగిరెడ్డి,కత్తి వెంకట సుబ్బరాయుడు, సుబ్బరాయుడు,కుంభగిరి కిట్టయ్య,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల స్వామి దర్శనం చేసుకున్న నన్నపనేని సదాశివరావు



డక్కిలి మండలం రిపోర్టర్ - వీసీ సుబ్బారాయుడు (శుభోదయం న్యూస్): తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న నన్నపనేని సదాశివరావు తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో బోర్డ్ మెంబర్.

## తిరుమలలో స్వామి దర్శనము చేసుకున్న టీటీడీ మాజీ చైర్మన్



డక్కిలి మండలం రిపోర్టర్ - వీసీ సుబ్బారాయుడు (శుభోదయం న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ పొట్ట సుధాకర్ యాదవ్ ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

## తిరుమల స్వామి వారిని దర్శించుకున్న నటుడు



డక్కిలి, మండలం రిపోర్టర్ - వీసి సుబ్బరాయుడు, (శుభోదయం న్యూస్): కామెడీ యాక్టర్. యోగి బాబు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.




మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ - వేల్పుల చిన్న గురవయ్య( శుభోదయం న్యూస్): 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దళిత బహుజన భీమ్ సేన,డప్పు మరియు జానపద కళాకారుల ఆధ్వర్యంలో75వ భారత రాజ్యాంగ వేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించడం జరిగింది, దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికిని దేశంలోని దళిత జాతి ప్రజలకు పూర్తిగా స్వేచ్ఛ స్వతంత్రాలు అందడం లేదని ఆయన అన్నారు దేశ ప్రజలందరికీ సరైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పొందిన నాడే ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని ఆయన అన్నారు. 1949సంవత్సరంలో. నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడి ప్రపంచ దేశాలకు దీటుగా అతిపెద్ద రాజ్యాంగంగా రూప కల్పన చేసిన గొప్ప మేధావి, బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా ఆయనను స్మరించు కోవడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు భారత రాజ్యాంగం గొప్పతనం గురించి కూడా తెలుసుకోవాలని అన్నారు.డప్పు మరియు జానపద కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు ఆదిరాల ఆదాం మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకి అంబేద్కర్ అందించిన గొప్ప భాగ్యం అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశంలోని ప్రతి పౌరుడు, పౌరురాలు రాజ్యాంగంలో పొందుపరచిన రీతిగా ఓటు హక్కు కల్పించడం ప్రాథమిక హక్కు, సమానమైన ఆస్తి హక్కును కల్పించి దేశానికి పెద్ద రాజ్యాంగం అందించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మహానుభావుడని అన్నారు. మాచర్ల కన్నయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని దేశానికి కల్పించకపోతే మనకు స్వతంత్రం వచ్చిన ఈ దేశంలో బానిసలు గారిని జీవించాల్సి వచ్చేదని అందుకే అంబేద్కర్ దేశ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులుపాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన మండల అధికారులపై

### జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన సిద్దవటం మండల అభివృద్ధి కార్యాలయం సభా భవనంలో మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆకే పా టి అమర్నాథ్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలక్షన్ అయిపోయాయి కనుక రాజకీయాలు పక్కన పెట్టి మండల అభివృద్ధికి కృషి చేయాలని సర్వసభ్య సమావేశం అంటే ఒక అసెంబ్లీ చర్చ మాదిరిగా జరగాలని వైద్య సిబ్బంది సమావేశానికి హాజరు కాకపోవడంపై విచారించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఇటీవల జరిగిన జనరల్ హాస్పిటల్ సమావేశంలో విధి నిర్వహణలో వైద్య సిబ్బంది ఉండాలని తెలియపరిచామని ప్రైమరీ హెల్త్ సెంటర్కు పేద ప్రజలు వైద్యం కోసం వస్తూ ఉంటారని మహిళల కాన్పులు కోసం ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దని ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లాలని సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి వైద్య సిబ్బంది సమావేశానికి రాకపోవడం వారి విధి నిర్వహణలో ఎంత అజాగ్రత్తగా ఉన్నారో దీన్ని బట్టి అర్థమవుతుందని రాబోయే మండల సర్వసభ్య సమావేశంలో ఇలాంటి పొరపాటు జరగకూడదని ఆయన అన్నారు. వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ. జడ్పిటిసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి. ఉప మండల అధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎంపీడీవో ఫణి రాజకుమారి ఇంచార్జ్ మండల తాసిల్దార్ మాధవి లత, ఎం ఈ ఓ, విలియం బాబు, ఐసిడిఎస్ అసిస్టెంట్ సిడిపిఓ, శోభారాణి అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఏఈ, జయచంద్ర మల్లేశ్వరి, ఎంపీటీసీలు, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, తదితర మండల అధికారులు పాల్గొన్నారు ఎటువంటి సమస్య లేకుండా మండల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

## . జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం



బుచ్చయ్యపేట, మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): బుచ్చయ్యపేట మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మండలంలో మంగళవారం జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని గ్రామ సంఘాల నుండి అధ్యక్షులు వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. విజయలక్ష్మి, వెలుగు ఏపిఎం రాజబాబు, స్థానిక ఎస్సై, పీహెచ్సి డాక్టర్, పోస్టల్ డిపార్ట్మెంట్ వారు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతులకు స్టిక్కీ ట్రాప్స్ వలన కలిగే ప్రయోజనాల పై అవగాహన కార్యక్రమం



బుచ్చయ్యపేట,మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లకు చెందిన కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రం, కొండెంపూడి ద్వారా మూడు నెలలు వ్యవసాయంలో క్షేత్ర స్థాయి శిక్షణ కోసం బుచ్చయ్యపేట మండలం పి. భీమవరం గ్రామం లో రావే కార్యక్రమం భాగంగా రైతులతో కలిసి పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడి శాస్త్రవేత్తలు అయిన డా. యన్.రాజ్‌కుమార్, డా. యన్ సతిబాబు, డా. యన్. కిషోర్, డా. ఎ .సౌజన్య, ఈఆర్. పి.బాబు సలాహమేరకు రైతులకు స్టిక్కీ ట్రాప్స్ వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే స్టిక్కి ట్రాప్స్ వాడే విధానాన్ని విద్యార్థులు బి. శివాని, స్నేహిత, జి. తేజస్విని, ఎ.వాసవి రైతులకు ఆచరణాత్మకంగా చూపించారు.

## బాల బాలికలకు బ్యాగులు పంపిణీ చేసిన సిఐ భీమా నాయక్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో నూనె ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న లాయల్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ లో బాల బాలికలకు బ్యాగులు పంపిణీ చేసిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్.

### గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించిన సిఐ



ఈ సందర్భంగా సిఐ భీమా నాయక్ మాట్లాడుతూ బాల బాలికలు క్రమశిక్షణతో మంచి వస్త్రధారణతో మంచి స్నేహాలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి ఎదిగి మీ తల్లిదండ్రులకు, మీ కుటుంబాలకు మంచి పేరు తేవాలని సూచించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండి ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ, ఎక్కడ ఎవరైనా చెడుగా (బాడ్ టచ్) ప్రవర్తించినట్లు మీకు అనిపిస్తే వెంటనే మీ తల్లిదండ్రులు కానీ, ఉపాధ్యాయులు కానీ సమాచారం ఇవ్వాలని సూచించారు. సంస్థ నిర్వాహకులు నూనె ప్రసాద్ దంపతులు బాలబాలికలతో కలిసి భీమా నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## గంధ మహొత్సవానికి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న దర్గా కమిటీ సభ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం సి ఎస్ పురం రోడ్డు నందు వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి గంధ మహొత్సవం ఈనెల 28వ తేదీ గురువారం జరగనున్న సందర్భంగా దర్గా పరిసరాలను పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి సూచనలతో రాఘవులు ఆధ్వర్యంలో సూపర్వైజర్ యాట రాఘవులు పంచాయతీ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రం చేసి, భక్తుల సౌకర్యార్థం సన్న కంకర చిప్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన పువ్వాడి రాంబాబు దంపతులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మాలదారులకు అన్న ప్రసాద వితరణ చేసిన పామూరు మాజీ వైస్ ఎంపీపీ



పువ్వాడి రాంబాబు,పామూరు సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. స్వామి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని



స్వామిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కావిటి సుబ్బయ్య, గుత్తి వెంకటరాజా, చెంచురామయ్య, గుంటుపల్లి దశరధ రాములు, పువ్వాడి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పంట దిగుబడులు తగ్గినప్పుడు - పంటల భీమానే రైతుకు ధీమా ! - వ్యవసాయ అధికారి జి స్వర్ణలత వెల్లడి




**టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేసుకోవాలని తద్వారా పంట దిగుబడులు తగ్గినప్పుడు రైతులకు భీమా నే ధీమ గా ఎంతో మేలు చేస్తుందని టంగుటూరు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి జి స్వర్ణలత అన్నారు. టంగుటూరు ఆలకూరపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలో ఆకుముడత పురుగు**




**పంటకు నష్టం కలిగిస్తుందని దాని నివారణకు మొదట క్లోరో ఫెర్రీఫాస్ మరియు వేప నూనె కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ముఖ్యంగా రబీ 2024 - 25 సీజన్ కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం (పంటల భీమా) కి షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని మన జిల్లాకు సెనగలు వరి జొన్న మినుము ఎండుమిరప మొక్కజొన్న పంటలకు భీమాకి గుర్తించడం జరిగిందన్నారు. రైతులు తమ ప్రీమియం వరి పంటకు డిసెంబర్ 31 వరకు మిగిలిన పంటలకు డిసెంబర్ 15 వరకు గడువు ఉందన్నారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు సహాయకులు శృతి ప్రభాకర్ మత్స్యశాఖ అధికారి ఎలీషా ఇరు గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.**

## భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన వైసీపీ నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ఎందరో మహానుభావుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం అని, మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగంతో నేడు బడుగు బలహీన వర్గాల ఉన్నతికి ఎంతో దోహద పడిందని పామూరు జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, పామూరు ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గట్ల విజయభాస్కర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్, అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు పలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నగర వనం లో కార్తీక మాస వన మహొత్సవం



కనిగిరి జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):కనిగిరి రేంజ్ పరిధి లోని నగర వనం లో కార్తీక మాసం సందర్భంగా వనభోజనాల కార్యక్రమం పట్టణం లోని వైష్టవి మహిళా డిగ్రీ కళాశాల వారి తొడ్పాటు తో నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి రేంజ్ అధికారి మాట్లాడుతూ కనిగిరి ప్రజల కొరకు ఈ నగరవనం



ఏర్పాటు చేశామని దైనందిక జీవితం నుండి విరామం కొరకు ఈ పార్క్ ఏర్పాటు చేసామని తెలిపారు. పార్కులో చిన్న పిల్లలు ఆడుకొనుటకు చిల్డ్రన్స్ ప్లే ఏరియాఏర్పాటు చేసామని, నడకకు వాకింగ్ ట్రాక్ ను ఆహ్లా దకంగా ఉండునట్లు అడవి గుండా ఏర్పాటు చేశామని, పార్కులో పుట్టిన రోజు పార్టీలు, ఫోటోషూట్ చేసి కొనుటకు మంచి ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజల సౌకర్యర్థం వాష్ రూం లు ఏర్పాటు చేసామని తెలిపారు. కనిగిరి మరియు హనుమంతుని పాడు మండలం పరిధిలోని ప్రజలు పార్క్ లోని సౌకర్యలను వినియోగించు కోవాలని తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమం లో వైష్ణవి కళాశాల అధినేత శ్రీ వెంకటేశ్వరరెడ్డి మరియు వారి సిబ్బంది, కనిగిరి రేంజ్ అధికారి టీ. ఉమా మహేశ్వర్ రెడ్డి, కనిగిరి సెక్షన్ అధికారి అల్లీమ్ కనిగిరి బీట్ ఆఫీసర్ నరసింహులు, బషీర్ మరియు రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న పంటల నమోదు కార్యక్రమం



యాడికి నవంబర్ 26 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండల వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా,యాడికి మండలమును ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో రైతులు,పంటల వివరాలు నమోదు చేసినట్లు మంగళవారం మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఓ ప్రకటనలో తెలిపారు.మండలంలో ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో సాధారణ



వర్షపాతం కన్నా తక్కువగా వర్షం కురవడం,దిగుబడులు ఆశాజనకంగా లేని కారణంగా ప్రభుత్వం యాడికి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినట్లు, వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న వర్షాధార పంటలను గుర్తించి,రైతుల వివరాలను వారి పంటల,ఆధార్,బ్యాంక్ ఖాత వివరాలను నమోదు చేసుకొని,అన్ని రైతు సేవా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కొరకు బహిరంగ నోటీసు బోర్డులో ఉంచినట్లు ఆయన తెలిపారు.రైతులు తమ తమ వివరాలను రైతు సేవా కేంద్రంలో పరిశీలించుకోవాలని ఆయన సూచించారు.అనంతరం ఈ జాబితాను ఈ నెల 28 వ తేదీన మంజూరు కొరకు ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# 75వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్న హెచ్ ఏ ఎల్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్

ముఖ్యఅతిథిగా పాల్గొన్న

ఎస్ ఏ ఎల్ డి జి ఎం హెచ్ ఆర్ సూర్య కుమార్ రావత్




తెలంగాణ స్టేట్ బ్యూరో, శివకుమార్, ( శుభోదయం న్యూస్): హెచ్.ఎ.ల్ ఎస్సీఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగం దినోత్సవాన్ని బాలానగర్ హెచ్.ఎ.ల్ పరిశ్రమలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్.ఎ.ల్ డీజీమ్ హెచ్. ఆర్ సూర్యకుమార్ రావుట్ ముఖ్య అతిధిగా విచ్చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ అన్ని దేశాల రాజ్యాంగం కన్నా మన రాజ్యాంగం చాలా గొప్పదని.రాజ్యాంగాన్ని కాపుడుకోవాల్సిన భాద్యత అందరి పై వున్నదని ఈరోజు భారత దేశంలో ప్రశాంతంగా నివసిస్తున్నాం అంటే అది బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం అని వారు పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారానే అందరం అనేక హక్కుల పొందుతున్నమని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో చీఫ్ మేనేజర్ హెచ్.ఆర్ ప్రహ్లాద్, సత్యనారాయణ, రికగ్నై స్డ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాసబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, కర్క నాగరాజు, చంద్రావునాయక్, సిబ్ఘతుల్లాహ్, వెంకటపతి, షకూర్,కుతాడి కృష్ణా, వెంకటేష్,అశోక్,నాగార్జున, కార్మిక్ సంఘ్ నాయకులు సుబ్బయ్య,శ్రీధర్,శ్రీనునాయక్ జీవన్,నాగేశ్వర్రావు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్,కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శులు శశి,చూడమన్, మాజీ అధ్యక్షులు వై. భాస్కర్ రావు,ఓబీసీ అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్, మధు, చలం, క్రాంతికుమార్,మహేందర్, శ్రీనివాస్,దీప్రాజ్,పరమేష్, ధనలక్ష్మి,మనోహర్,గడ్డం రమేష్,విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్) : నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా సి ఆర్ ఆర్ పథకం ద్వారా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో



నూతన రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నందిగామ నుండి బానూరు గ్రామం వరకు కోటి రూపాయలు అంచనా వేయడంతో నిర్మించి తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం నందిగామ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 50వేల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, గోపాల్,. శ్రీశైలం యాదవ్, ఎంపీడీవో యాదగిరి, పంచాయతీరాజ్ విభాగం డి ఈ సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజేపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

ఇ నరేష్ ,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు,

మేరుగు చంద్రయ్య ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్ (శుభోదయం న్యూస్) : రైతు వ్యతిరేక మూడునల్ల చట్టాలు, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో నిరసన ఆందోలన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఇ నరేష్, అఖిలభారత రైతు-కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య లు మాట్లాడుతూ.. సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కె ఎం), కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం దేశంలోని వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను ఆధాని, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుటకై రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తీసుకువచ్చాడని, ఈ చట్టాలను రద్దు చేసేవరకు దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని రైతులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, పైడిపల్లి రమేష్, ఎం కొమురయ్య, ఐ సాంబయ్య, కే మల్లేశం, ఈ సతీష్,ఎండి పాషా, డి కృష్ణారెడ్డి, గుండు రాజయ్య, గురుదత్త సాయి, ఎన్ బాలకృష్ణ, కాసర్ల మల్లేష్, సదయ్య, జనార్ధన్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత సీనియర్ జర్నలిస్టు కనుకుంట్ల రమేష్ కు ఘనంగా ఆత్మీయ సన్మానం



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి పటేల్, (శుభోదయం న్యూస్)75 వ భారత రాజ్యాంగ%శీ% దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదిగ మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక రాజ్యలక్ష్మి



ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాదిగ మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షులు వాసంపెల్లి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గౌరవ శ్రీ కనుకుంట్ల రమేష్ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత గారికి ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నిర్వాహకులకు కనుకుంట్ల రమేష్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# తిరుమలగిరి బుగులోని వెంకన్న జాతర మిగులు బడ్జెట్ రూ.3,లక్షల 50 వేలు...



రేగొండ. మండలం రిపోర్టర్:-మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ప్రతి యేటా నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమికి ఐదు రోజుల పాటు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు ఈ నెల 18 న ముగిసాయి.దీంతో జాతర హుండీ ఆదాయం,జాతర ఆదాయం మొత్తం ప్రతి ఏటా లెక్కలు వేయాగ జాతర ఖర్చులు పోను ఒక్క రూపాయి కూడా ఆదాయం మిగిలేది కాదని ప్రతి యేటా స్వామి వారే బాకీ ఉండేవారని కానీ జాతర చరిత్రలో తొలిసారిగా ఎన్నడూ లేని విధంగా అన్ని ఖర్చులు పోను అక్షరాల రూ.3 లక్షల 50 వేల రూపాయల మిగులు బడ్జెట్ నిల్వకు రావడం జరిగిందని జాతర ఛైర్మెన్ రొంటాల వెంకటస్వామి అన్నారు.మొత్తం ఆదాయం 12 లక్షలు రాగా జాతర అన్ని ఖర్చులు,దేవాదాయ శాఖ కాంట్రిబ్యూషన్ చెల్లింపు రూ.1,90,000 లు పోగా ఇంకా జాతర నిల్వకు రు. 3,50,000 లు మిగిలాయని తెలిపారు.జాతర ఇంత పెద్ద విజయం సాధించడానికి కృషి చేసిన గౌరవనీయులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి జాతర డైరెక్టర్ల కు,అలాగే తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలాగే తిరుమలగిరి గ్రామ ప్రజలకు పేరు పేరున ఛైర్మెన్ వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపారు.

# పడి పూజలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి పట్టణంలోని 4వ వార్డు పరిధిలో గల పోసానిపల్లి గ్రామంలో ఈశ్వర్ గౌడ్ గురు స్వామి ఇంట్లో మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం భిక్ష కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు కృష్ణా రెడ్డి, ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్, ఎమ్మెల్యే మదన్ మోహన్ పిఏ సిద్దు, మాజీ జడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సాయిలు, బిక్కనూరు సంజీవరెడ్డి, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి, పోసానిపల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ సమస్యల పరిష్కరించాలి

ఇంఛార్జ్ కమీషనర్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ గారికి వినతి పత్రం ఇచ్చిన కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్): ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు " రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ఒక వైపు లైట్లు కొంతకాలంగా పూర్తిగా వెలగకుండా పోవడంతో చీకటిగా ఉండి రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నదని,అలాగే నగర సుందరీకరణ లో భాగంగా రామగుండం రైల్వే స్టేషన్ నుండి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వరకు ఉన్న సెంట్రల్ లైటింగ్ స్తంభాల చుట్టూ అందంగా కనిపించేలా ఎల్ ఇ డి తీగ లైట్లు చుట్టాలని,కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలో చీకటిగా ఉండకుండా హై మాస్ట్ లైట్ ఏర్పాటు చేయాలని,రామగుండం లోని 20, 21, 22 మరియు 1 వ డివిజన్ లలో చెత్త తీయడానికి కనీసం రెండు ట్రాక్టర్ లు అవసరం ఉండగా కేవలం ఒక్క ట్రాక్టర్ మాత్రమే కేటాయించడంతో చెత్త ఎత్తకుండా మిగిలిపోతున్నదని. కాబట్టి నగర పాలక సంస్థ కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్ లలో ఒక్కటి రామగుండం లోని డివిజన్ లకు కేటాయించాలని కోరుతు,అలాగే శ్మసనవాటికలో బోర్ వెల్ ఏర్పాటు చేయాలని, కొత్తగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్ పోల్స్ కి కరెంట్ తీగలను, లైట్స్ ఏర్పాటు చేయాలని కోరడమైదని, అందుకుగాను గౌరవ అడిషనల్ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారిస్తామని అన్నారని తెలిపారు.

# నీలం మధు ముదిరాజ్ ని ఆహ్వానించిన ఉట్ల గ్రామ నాయకులు



జిన్నారం: (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఊట్ల గ్రామపంచాయతీలో 28 గురువారం నాడు 12 గంటలకు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సంఘ భవనం ప్రారంభోత్సవం కార్తీక మాస వనభోజనంకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ని ఉట్ల మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంకరబోయిన మహేష్,ఉట్ల బోగురు సత్యనారాయణ,పూజారి బిక్షపతి,పూజారి శ్రీనివాస్, బుష గారి బిక్షపతి, చిరుమని మల్లేష్, నీరుని ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- మత్తమాల గ్రామ రైతులకు గత వారం రోజుల క్రితం 63 కేవీ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల కొరకు ఇవ్వగ, వారం రోజుల నుంచి రైతులను ఇబ్బందులకు గురి చేయడం జరిగింది.సరిఅయిన కాలంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ అందివక పోవడం వలన స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుక రావడంతో, ఎమ్మెల్యే వెంటనే స్పందించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా గారిని పంపి, మండలంలోని దేవునిపల్లి గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ డిఈ, ఏఈ లతో మాట్లాడి రైతులకు ట్రాన్స్ఫార్మను ఇప్పించడం జరిగింది. అలాగే వేరే రైతులకు కూడా ఎలాంటి ఇబందులు కలగకుండా మరమ్మతులు చేసి రైతులకు అందించాలని అన్నారు. రైతులు తమ పొలాలలో వరి తుకాలు వేయడానికి ఆలస్యం అవుతుందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు రోజులకు రైతులకు అందించాలని కోరారు. మాత్తమల గ్రామ రైతులు ఎమ్మెల్యేకు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, గ్రామ సీనియర్ నాయకుడు జైపాల్ రెడ్డికి ధన్యవాదములు తెలుపడం జరిగింది.

# విద్యార్థిని శైలజ మృతికి కారణమైన వార్డెన్, జిల్లా అధికారులను సస్పెండ్ చేయాలి

చిప్పకుర్తి శ్రీనివాస్ (టీవియువి) రాష్ట్ర కార్యదర్శి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) - మంచిర్యాల జిల్లా:అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గత నెల ఫుడ్ పాయిజన్ జరిగి చాలామంది విద్యార్థినిలు ఆస్పత్రి పాలయ్యారు. ముఖ్యంగా ఇందులో శైలజ అనే విద్యార్థిని 25 రోజుల పాటు హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. విద్యార్థిని మృతికి కారణమైన వార్డెన్ మరియు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులను విధుల నుండి తొలగించాలి. జిల్లా గిరిజన అధికారుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని చనిపోయిందని అన్నారు. ఈ విషయం పై ప్రభుత్వ స్పందించి విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించదాంతో పాటుగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని. జిల్లాలో మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలనీ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి) రాష్ట్ర కమిటీగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అరుణ్, కళ్యాణ్ కుమార్ మరియు సుధాకర్ లు పాల్గొన్నారు

# పటేల్ గూడా గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది



అమీన్పూర్: (శుభోదయం న్యూస్) : ఈరోజు అమీన్పూర్ మండలం పటేల్ గూడా గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంజర్ల విష్ణు, జయ బాలరాజ్, జయ నందు, కంజర్ల రాములు, జయ శ్రీనివాస్,తన్నీరు శ్రీకాంత్,తదితరులు పాల్గొని భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది.

# ఎల్లారెడ్డి ప్రజల సమస్యలను తెలిపిన వెంటనే పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో పలువురు వారి సమస్యలు చెప్పుకోవడానికి ఎల్లారెడ్డి మున్సిపాలిటీకి వస్తున్న సందర్భంలో స్వయంగా చైర్మన్ పద్మ శ్రీకాంత్ వారి సమస్యలను తెలుసుకొని అధికారులను పిలిపించి ప్రజలకు ఎక్కడ కూడా ఇబ్బంది కలగకుండా సత్వరమే సమస్యలు పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది. ఈ విషయమై వెంటనే కమిషనర్ శ్రీహరి రాజు గారితో చర్చించి ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని చైర్మన్ పద్మ శ్రీకాంత్ కోరడం జరిగింది.

## 7వ వార్డ్ కాలని వాసులకు త్రాగునీటి సమస్య తీర్చిన మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- పాలక వర్గ సభ్యులు మంగళవారం ఉదయం మున్సిపల్ పరిధిలోని 7 వ వార్డులో కాలనీ వాసులకు త్రాగు నీటిని సరఫరా చేసే బోరు మోటార్ కాలిపోవడంతో కాలనీ వాసుల సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్ళారు. వెంటనే స్పందించిన చైర్మన్ నూతన బోరు మోటార్ , స్టార్టర్ ను గంటల వ్యవధిలో ఏర్పాటు చేయించడంతో , కాలనీ వాసులు చైర్మన్ పద్మ శ్రీకాంత్, పాలక వర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎడ్ల కిషన్, కౌన్సిలర్ నీలకంఠం, నాయకులు నునుగొండ శ్రీనివాస్, మంచిర్యాల విద్యాసాగర్, గాదె తిరుపతి, సంగని పోచయ్య, వాటర్ వర్కర్ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి కొండా సురేఖ మరియు ఎమ్మెల్యే విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): పెద్దపల్లి మండలం. సబ్బితం గ్రామంలో శ్రీ.సీతారాంజనేయ స్వామి దేవాలయంలో రాష్ట్ర దేవాదాయ పర్యావరణ. అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష. ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ అభివృద్ధి కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సి.జి.యఫ్ ద్వారా 50,00,000. లక్షల రూపాయల నిధులతో దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.అనంతరం మంత్రి కొండా సురేఖ కి రాఘవపూర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికి అనంతరం రాఘవపూర్ నుండి సబ్బితం గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.సీతా రామాంజనేయ స్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రి కి మరియు ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు మంత్రి ని ఎమ్మెల్యే ని వేదమంత్రాల సాక్షిగా ఆశీర్వాదహించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు మరియు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప. పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపు మేరకు భారత రాజ్యాంగ గౌరవ దివస్



ఎ (శుభోదయం న్యూస్) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా రథసారథి గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ గౌరవ దివస్ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, సంగారెడ్డి బిజెపి జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది ,ఈ సందర్భంగా, మన దేశాన్ని గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయులను స్మరించుకోవడం జరిగింది.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.రాజ్యాంగ పుస్తక ప్రదర్శనమన రాజ్యాంగ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శించే కార్యక్రమాం నిర్వహించడం జరిగింది మన రాజ్యాంగంలోని విలువలను మనసారా అంగీకరిస్తూ, ఈ కార్యక్రమా ఘనంగా విజయవంతం చేసిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు జిల్లాలో ఉన్నటువంటి బిజెపి రాష్ట్ర ,జిల్లా పదాధికారులు, ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు వివిధ మోర్చాల జిల్లా రాష్ట్ర నాయకులు, అసెంబ్లీ మరియు పార్లమెంట్ కన్వీనర్లు కో కన్వీనర్లు, మున్సిపల్ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు ,వెంకట నరసింహారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ మందుల నాగరాజు, కసిని వాసు అసెంబ్లీ కో కన్వీనర్ మల్లేశం, శ్రీనివాస్ గుప్తా ,జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గౌడ్ జిల్లా కార్యదర్శి ఎల్లన్న, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి ,నరేష్ నాయకోటి రాములు, శ్రీనివాస్ రెడ్డి, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భవానీపేట గ్రామంలో సిఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం భవానీపేట గ్రామంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ ఇంటిటికి వెళ్లి మంగళవారం అందజేశారు. మన ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నేరుగా గ్రామ మరియు మండల కార్యకర్తల ద్వారా అందచేయడం జరిగింది. ప్రజల వద్దకు పాలన అనే సంకల్పంతో మన ఎమ్మెల్యే గారు నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలను కనివిని ఎరుగని రీతిలో సేవలందిస్తున్నటువంటి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మెరుగు జీవన్, దుబ్బల నారాయణ, మదర్ పాషా, సందీప్, శంకర్ గౌడ్, నారా గౌడ్, రవీందర్, పోచయ్య, వెంకన్న, లక్ష్మీనారాయణ, నారాయణ, సాయిలు,విట్టల్, మోహన్, లక్ష్మణ్, బాలయ్య, రమేష్,సతీష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- స్థానిక గ్రంథాలయ ఆవరణంలో 75 వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా పలువురు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ తన్నీరు బాలాజీ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు శ్రీమతి వి ప్రియాంక గ్రంథాలయ నిర్వహకులు గుమ్మడి వర్ధన్ రాజు వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఈనెల 29న చేపట్టే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : ఈ నెల 29 న జరిగే దీక్షా దివాస్ కు జిల్లా నలుమూలల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని కొప్పుల ఈశ్వర్ పిలునిచ్చారు ఒక్క చుక్క రక్తం కారకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన మన అధినాయకులు కేసీఆర్ పాదయాత్రలు. రహదారుల దిగ్బంధం. రాస్తారోకోలు. ఎన్నో నిరసనలతోనే ఉద్యమం జరిగిందని గుర్తు చేశారు. దేశమే ఆచర్యపోయే విధంగా జరిగిన ఆనాటి ఉద్యమాన్ని గుర్తు చేసుకోవడానికే దీక్షా దివాస్.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని. కాంగ్రెస్ చేస్తున్న మోసాల పై గ్రామాల్లో చర్చ పెట్టాలన్నారు. మళ్ళీ బిఆర్ఎస్ కు పూర్వ వైభవం రావాలంటే గడపగడపన చర్చ జరగాలని అన్నారు.ఉద్యమంలో కెసిఆర్ కరీంనగర్ లో నిర్వహించిన సింహగర్జన కు జనాలు స్వచ్చందంగా వచ్చారని గుర్తు చేశారు.మళ్ళీ ఆ రోజులు రావాలి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉంది.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. మాజీ జెడ్పీటీసీలు. ఎంపీపీలు. మరియు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు. మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి ఎస్ పి వెంకటేశ్వర్లు



శ్రీ శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): రాజ్యాంగ ఉద్దేశాన్ని నెరవేర్చవలసిన బాధ్యత ప్రభుత్వాలు పైన ఉన్నది, దేశ ప్రజలకు నాణ్యమైన పరిపాలనను అందించాలంటే రాజ్యాంగ వ్యవస్థలు స్వతంత్రంగాను సమర్థవంతంగానూ పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. మంగళవారం పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ వెంకటేశ్వర్లు, బీచిగానపల్లి రామాంజనప్ప లు పాల్గొని డాక్టర్ బాబా



సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగం విశిష్టత గురించి తెలిపారు. హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం స్వతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశ పరిపాలన వ్యవస్థ కోసం రాజ్యాంగం రూపొందించే బాధ్యతను మహనీయుడు అంబేద్కర్ కు ఇవ్వడం జరిగింది. అంబేద్కర్ ఈ దేశ ప్రజల ఆశలను ఆకాంక్షలను నెరవేర్చి ప్రజలకు సమాన హక్కులను అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఆ మహనీయుడు అందించిన రాజ్యాంగం ద్వారా ఈ దేశ ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించాలంటే రాజ్యాంగ వ్యవస్థలు స్వతంత్రంగాను సమర్థవంతంగానూ పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బిజిగానిపల్లి రామాంజినప్ప చైతన్య వేదిక గౌరవ అధ్యక్షుడు జిల్లా డివిఎంసి మెంబర్ రాజ్యాంగ యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో బహుజనచైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవికుమార్, గౌరవ సలహాదారులు మునిమడుగు నరసింహులు, రాంపురం రామాంజనేయులు, పెనుగొండ బోయపేట బాబు,కొండంపల్లి హనుమంతు నాయక్, ఆంద్రస్, రాము, పరిగి నాగరాజు,పైడి రాందాస్ తులసి, లక్ష్మణ్ నాయక్ కోనాపురం అంజి, రిటైర్డ్ విఆర్ఓ గోవిందప్ప,ఎస్సీ కాలనీ యూత్ తదితర అనేకమంది పాల్గొనడం జరిగినది,అనంతరం పెనుగొండ తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నందు బహుజన చైతన్య వేదిక బృందం పాల్గొనడం జరిగినది.

## మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ తరపున బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఘన నివాళి



మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో - హనుమాద్రి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్): ఈరోజు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి %జూ% రెడ్డి, మెదక్ జిల్లా బిజెపి కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ బిజెపి నాయకులు రాజేందర్, సత్యమన్న, మండల అధ్యక్షుడు రాకేష్, శ్రీనివాస్, అడ్వకేట్ సుభాష్ చంద్ర గౌడ్, సాయిరాం యాదగిరి బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది

## నర్సాపూర్ బీజేవైఎం ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వం కోసం సమావేశం



మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో - హనుమాద్రి బాలా గౌడ్(శుభోదయం న్యూస్): ఈరోజు బీజేవైఎం నర్సాపూర్ మండల్ అధ్యక్షులు రాజేష్ అధ్యక్షతన క్రియాశీల సభ్యత్వం సమావేశం లో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ ముఖ్య అతిథులుగా పాల్గొని బీజేవైఎం క్రియాశీల సభ్యత్వని పర్యవేక్షించడం జరిగింది ఈ సమావేశంలో బీజేవైఎం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్ బిజెవైఎం రాష్ట్ర నాయకులు అర్వింద్ వాల్దాస్, నర్సాపూర్ బిజెవైఎం ఉపాధ్యక్షులు ప్రవీణ్, లక్ష్మణ్ మరియు చారి, బీజేవైఎం జిల్లా నాయకులు అనిల్, రామచంద్రపూర్ బూత్ అధ్యక్షులు నాని, వేణు, నాగరాజు, దామోదర్, మహేష్,అఖిల్,వినయ్, నవీన్,పోచయ్య,రాకేష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైద్య వృత్తిలో సేవ భావం అనేది చాలా ముఖ్యం : డాక్టర్ తాడివలస దేవరాజు





ఒంగోలు, (శుభోదయం న్యూస్): అందరు నిత్య విద్యార్థుల ఉండాలని, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్టు ప్రతి ఒక్కరు టెక్నాలజీని ఉపయోగించుకుంటూ జ్ఞానాన్ని పెంచుకోవాలని , వైద్య వృత్తిలో సేవ భావం అనేది చాలా ముఖ్యమని తెలిపిన డాక్టర్ తాడివలస దేవరాజు, ఒంగోలులో ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ నందు జరిగిన ఫిజియో కానివల్ లో 2019 - 2024 ఫిజియోథెరపీ బ్యాచ్ పాస్ అయిన వారికి ఫిజియో డాక్టర్ డిగ్రీ ప్రధానోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ




కార్యక్రమంలో చీరాలకు చెందిన డాక్టర్ తాడివలస దేవరాజుకు మరియు డాక్టర్ పంబ నరేష్ కుమార్ ,తేజ రెడ్డి ఫిజియోథెరపీ డాక్టర్ డిగ్రీని అందించకున్నారు. గేమ్స్ లో గెలుపొందిన టీమ్స్ కి బహుమతులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సంజీవరెడ్డి మరియు ప్రిన్సిపల్ సుధాకర్ , ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు అందరు కూడా నిరంతరం వైద్య వృత్తిలో వచ్చేటువంటి అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ,పేదలకి వైద్యసేవల అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ కాలేజ్ చైర్మన్ సుబ్బ లక్ష్మి , బి రాజేష్ ,బేర్ ఆరుణ్ , రేష్మ ,ఏ ఓ రిచర్డ్స్ దేవరాజు ,ఎస్ వి కాలేజ్ మరియు ఆర్ పి ఆర్ కాలేజ్ అధ్యాపకులు, ఫిజియోథెరపీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంత ప్రారంభం




పాపన్నపేట, మండల రిపోర్టర్-రవి, (శుభోదయం న్యూస్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ,పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పాపన్నపేట ఈశ్వరాలయం ప్రాంగణంలో మంగళవారం ఇంకుడు గుంత ప్రారంభించారు.ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి నాయిమ్,టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,పాపన్నపేట మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,నాయకులు బి.కొండ రాములు తదితరులు ఉన్నారు.

## రహదారి పనులకు శంకుస్థాపన



పాపన్నపేట, మండల రిపోర్టర్- రవి(శుభోదయం న్యూస్):పాపన్నపేట మండల పరిధి లోని ఎల్లాపూర్ గ్రామంలో బిటి రహదారుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మంగళవారం శంకుస్థాపన చేశారు.ఇందులో భాగంగా ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,నాయకులు శ్రీకాంత్ అప్ప,ప్రశాంత్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరులో భారత రాజ్యాంగం 75వ ఆమోద దినోత్సవ వేడుకలు!



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- భారత రాజ్యాంగం 75 వ ఆమోద దినోత్సవ వేడుకలు టంగుటూరులో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా టంగుటూరు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బొమ్మల సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత రైట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు మరియు రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి అశోక్ బాబు జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కే కృష్ణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ బి సతీష్ శివ వెంకటేశ్వర్లు కోటు దేవా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పెండేకల్ ఆర్ఎస్ లో హాస్టల్లో ఘనంగా జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.....



తుగ్గలి మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని ఆర్ ఎస్ పెండెకల్ లోని స్థానికంగా ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సమక్షంలో డాక్టర్ భీం రావ్ అంబేద్కర్ యొక్క చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ పి.సుంకన్న మాట్లాడుతూ నేడు 26.నవంబర్.1949 వ సంవత్సరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రపంచ మేధావి రాజ్యాంగ రూపకల్పనకు చేసిన కృషిని ,ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ దేశంలోని బడుగు బలహీనర్గాలకు చెందిన అన్ని సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని కృషి చేసిన మహనీయులు మన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలోని విద్యార్థులు హాస్టల్ సిబ్బంది మనోహర్,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది .బిజెపి నాయకులు మాట్లాడుతూ 26 నవంబర్ 1949 న. భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది మరియు అందువల్ల రాజ్యాంగం యొక్క సిద్ధాంతాలను వ్యాప్తి చేయడానికి మరియు డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ ఆలోచనలను వ్యాప్తి చేయడానికి ఈ రోజును ఎంచుకున్నారు అన్నారు. వా రు. రాసిన రాజ్యాంగానికి అనుకూలంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యాయవ్యవస్థలో మార్పులతో రాజ్యాంగ రక్షణ ఆర్టికల్ 370 రద్దు చేయడం జరిగింది .రాజ్యాంగ పరిరక్షణ రాజ్యాంగ హక్కును గౌరవిస్తూ నారీ శక్తి బిల్లు పరిష్కరణ చేశారు.రాజ్యాంగ బద్ధంగానే త్రిపుల్ తలాక్ సమస్యను పరిష్కరించి ముస్లిం మహిళలకు మేలు చేయడం జరిగింది అన్నారు. రాజ్యాంగానికి లోబడే అయోధ్య వివాదాన్ని పరిష్కరించారుడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు అందించిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఉదాత్తమైన విలువలను నిలబెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రపట్ల సునీల్ రెడ్డి. పెద్దపల్లి జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ అయ్యాన్న భూమన్న.జిల్లా సభ్యత్వ ప్రబారి ఆర్ముళ్ళ పోచం. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు. రామగుండం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి. అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు మండల ఇన్చార్జులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయికి బాచారం విద్యార్థి అబ్దుల్లా - రాష్ట్రస్థాయిలో బంగారు పతకం



పాపన్నపేట, మండల రిపోర్టర్ - రవి, (శుభోదయం న్యూస్) : మెదక్ నియోజకవర్గం లోని పాపన్నపేట మండల పరిధిలోని బాచారం గ్రామానికి చెందిన అబ్దుల్లా రాష్ట్రస్థాయిలో బంగారు పథకం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు కోచ్ నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రామగుండం పెద్దపల్లిలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అధిక బరువు కేటగిరీలో బంగారు పతకం సాధించాడని, వచ్చేనెల ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొననున్నాడని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మెదక్ గుల్షన్ క్లబ్ లో సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ వద్ద శిక్షణ పొందుతున్న అబ్దుల్లా గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ నగేష్ శిక్షణలో జాతీయస్థాయికి ఎంపికవడం పట్ల బాచారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రాంతీయ పార్టీలు చిరంజీవులు



దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలని, జాతీయ పార్టీలైన తమది మాత్రమే ఎదురులేని ఆధిపత్యం కావాలని కాంగ్రెస్, బీజేపీ కొన్ని దశాబ్దాలుగా ప్రయత్నిస్తున్నాయి. అది నెరవేరేది కాదని ఇప్పటికే అనేకసార్లు రుజువైంది. ఈ రెండు జాతీయ పార్టీలు తమ సొంత బలంతో అధికారానికి రాలేక ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోక తప్పని దశ వచ్చిన తర్వాత సైతం, ఒకవైపు వాటిపై ఆధారపడుతూనే మరొకవైపు వాటిని బలహీనపరిచి, చీల్చి, కబళించే వ్యూహాలను సాగిస్తూ వస్తున్నారు. ఆయా పరిస్థితుల్లో ఈ వ్యూహాలు అప్పుడప్పుడు పనిచేసి ప్రాంతీయ పార్టీలు బలహీనపడిన సందర్భాలు లేకపోలేదు. కానీ, అవి చిరంజీవుల వలె తిరిగి అంతలోనే పైకి లేస్తూ జాతీయ పార్టీలకు తమతో కలిసి నడవక తప్పని విధిలేని స్థితిని సృష్టిస్తున్నాయి. కొద్దిరోజుల కిందటి మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఫలితాలు అందుకు తాజా ఉదాహరణ. ఎదురుగా ఉన్న సీట్ల లెక్కలే ఆ మాట చెప్తున్నాయి. మహారాష్ట్రలో బీజేపీ రెండు ప్రాంతీయ పార్టీలతో, కాంగ్రెస్ మూడు పార్టీలతో పొత్తులు కలిసాయి. ఝార?ండ్‌లోనూ ఇరువురూ అదే పనిచేశారు. ఆ రెండింటిలో గెలిచిందెవరు ఓడిందెవరు, ఎవరికెన్ని సీట్లు వచ్చాయి అన్నవి కాదు ప్రశ్నలు. ఇరువురు కూడా ఒంటరిగా పోటీ చేయలేకపోయారు, ప్రాంతీయ పార్టీలతో పొత్తు తప్పదనుకున్నారనేది విషయం. అట్లా భావించి బీజేపీ ఎన్డీయేని, కాంగ్రెస్ పార్టీ యూపీఏని ఏర్పాటుచేసుకోవటం మొదలై రెండు నుంచి మూడు దశాబ్దాలు గడిచాయి. వాటి బలహీనతలు అంతకు మరో దశాబ్దం ముందు నుంచి ఆరంభమయ్యాయి. ఆ బలహీనతలకు మూలాలను వెతకాలంటే ఇంకొక రెండు దశాబ్దాలు వెనుకకు వెళ్లాలి. ముఖ్యంగా కాంగ్రెస్‌కు సంబంధించి. స్వాతం త్ర్యం వచ్చినప్పటి నుంచి అది మన దేశాన్ని పాలిస్తున్న పార్టీ గనుక. ఆ విధంగా ఇది కనీసం అరవై ఏండ్ల చరిత్ర. బలహీనతల మూలాలు అప్పటివి కాగా, ప్రాంతీయ పార్టీలతో పొత్తులు తప్పవనుకునే విధిలేని స్థితి బీజేపీకి పూర్వరూపమైన జనసంఘ్‌కు నేషనల్ ఫ్రంట్ వేదికగా 1989లో ఏర్పడగా, కాంగ్రెస్‌కు యూపీఏ వేదికగా 2004లో ఎదురైంది. ఈ విధిలేని స్థితి ఉభయులకు కూడా ఈ 2024లోనూ కొనసాగుతున్నదనేది గుర్తించవలసిన విషయం. అంతే ముఖ్యమైన మరొక విషయం ఏమంటే, ఈ స్థితి నుంచి బీజేపీ, కాంగ్రెస్‌లలో ఏదీ కూడా కనుచూపు మేరలో బయటపడే అవకాశాలు లేవు. ఇది ఏదో జోస్యం వంటిదో లేక ఆశాభావం లాం టి మాటో కాదు. జాతీయస్థాయి పరిస్థితులను, వివిధ రాష్ట్రాల పరిస్థితులను గమనించినప్పుడు తోచేది ఇదే. పరిస్థితులు అంటే ఏమిటి? ఇందు లో ప్రధానంగా గమనించవలసినవి రెండున్నా యి. మొదటిది కాంగ్రెస్, బీజేపీ రెండూ కూడా తమ అస్తవ్యస్త విధానాలు, అసమర్థ పాలనలు, అవినీతి కారణంగా, తాము అధికారంలో ఉండిన సమయాలలో ప్రజల విశ్వాసాన్ని పొందలేకపోవటం. అదే స్థితి ఇప్పటికీ ఉండటం. వైఫల్యాల నుంచి, గత పరాజయాల నుంచి పాఠాలు నేర్వకపోవటం. ఇది మొదటిది కాగా, ప్రజలలో పలురకాల చైతన్యాలు, వాటితో పాటు ఆకాంక్షలు పెరుగుతుండటం. ఏ పార్టీ పట్ల, నాయకుని పట్ల కూడా ఒకప్పటి వలె గుడ్డిగా అనుసరించే విధేయతలు లేకుండా పోతుండటం. ఈ పరిణామాల ఫలితంగా వ్యక్తిగత ప్రయోజనాల నుంచి తమ ప్రాంతీయ ప్రయోజనాల వరకు ప్రధానం అవుతుండటం. ఇది రెండవది. ఇవి రెండూ మౌలికమైన స్థితులు. తక్కినవ న్నీ వీటికి లోబడి వీటి చుట్టూ తిరిగేవే. కాంగ్రె స్, బీజేపీలలో ఎవరు ఏ నినాదాలు ఇచ్చినా, ఏ మ్యానిఫెస్టోలు ప్రకటించినా, ఎవరితో పొత్తులు పెట్టుకున్నా, మరేమి ఎత్తుగడలు వేసి నా, ఏ సిద్ధాంతాలు మాట్లాడినా, ఎటువంటి అజెండాలు తెరపైకి తెచ్చినా, అన్నీ కూడా ఈ రెండు వైఫల్యాలను, బలహీనతలను అధిగమించి, ప్రజలను నమ్మించి, అంతిమంగా అధికారం సంపాదించటానికి మాత్రమే. తిరిగి గుర్తుచేసుకోవాలంటే, తమ అస్తవ్యస్త విధానా లు, అసమర్థ పాలనలు, అవినీతి కారణంగా కోల్పోయిన ప్రజల విశ్వాసాన్ని పలు విధాలుగా వారిని మరొకమారు వంచించటం ద్వారా సంపాదించి, అధికారం చేజిక్కించుకోవటం కోసమే. అదేవిధంగా, ప్రజలలో పెరుగుతున్న చైతన్యాలను, వారి సరికొత్త ఆకాంక్షలను మభ్యపెట్టి, ఏ పార్టీ పట్ల కూడా స్థిరంగా లేకుండాపోయిన విధేయతలను అధిగమించి ఎన్నికలు గెలవటం కోసమే. అందులో సఫలమవుతారా లేదా అన్నది వేరే ప్రశ్న. ఒకసారి కావచ్చు, మరోసారి కాకపోవ చ్చు. వారు ఆ వలయంలోంచి బయటపడలేరన్నది మాత్రం గుర్తించవలసిన ప్రధాన విష యం. బయట పడాలంటే పైన పేర్కొన్న రెండు పరిస్థితులను అధిగమించాలి. ఆ పనిచేయటం వారికి సాధ్యమయ్యేది కాదు. తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేరేందుకు అస్తవ్యస్త విధానాలు, అసమర్థ పాలన, అవినీతి, ప్రజల మేలు కోసం చిత్తశుద్ధితో పనిచేయకపోవటం, వారి చైతన్యాలను, ఆకాంక్షలను పట్టించుకోకపోటం, పక్కదారి పట్టించటం, ప్రాంతాల ఫెడరల్ అవసరాలను, హక్కులను హరించి అధికార కేంద్రీకరణలు చేయటం వంటివన్నీ వారికి ఒక తప్పనిసరి అవసరం. తమ స్వార్థ ప్రయోజనాల ప్రాతిపదికగా వారికి ఏర్పడిన స్వభావమది. ఒకవైపు ఇది ఆ రెండు పార్టీల స్వభావం ఎట్లా అయిందో, మరొకవైపు దేశంలోని ప్రాంతాలకు, అక్కడి ప్రజలకు ఫెడరలిజం తమ స్వభావంగా మారింది. ఈ స్వభావం అనే దానిలోకి అనేకం వస్తాయి. తమ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలు, చరిత్ర, సంస్కృతి, ఆకాంక్షలు, ప్రత్యేక గుర్తింపులు మొదలైనవన్నీ. ఒకవైపు ఇది ఆ రెండు పార్టీల స్వభావం ఎట్లా అయిందో, మరొకవైపు దేశంలోని ప్రాంతాలకు, అక్కడి ప్రజలకు ఫెడరలిజం తమ స్వభావంగా మారింది. ఈ స్వభావం అనే దానిలోకి అనేకం వస్తాయి. తమ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలు, చరిత్ర, సంస్కృతి, ఆకాంక్షలు, ప్రత్యేక గుర్తింపులు మొదలైనవన్నీ. మరొకవైపు జాతీయపార్టీలకు జాతీయ ప్రయోజనాల పేరిట జాతీయస్థాయి ఆర్థికశక్తుల ప్రయోజనాలు, అనగా పెద్ద ధనవంతులు వ్యాపారాల వారు, వారితో సంబంధాలుండే విదేశీ ఆర్థికశక్తులు ప్రధానమవుతాయి. తమ యూనిటరిస్టు పెత్తందారీతనం ప్రధానమవుతుంది. అందుకు తగిన విధానాలతో పరిపాలిస్తూ అందుకోసం ప్రాంతాల ప్రయోజనాలను, ఆకాంక్షలను బలిపెట్టజూస్తారు. రెండింటి మధ్య వ్యతిరేకతలన్న వి, లేదా వైరుధ్యాలన్నవి అక్కడ మొదలవుతాయి. జాతీయ పార్టీలు, నాయకత్వాలన్నవి నిజం. జాతీయ దృష్టితో మొత్తం అన్ని ప్రాంతా ల ప్రయోజనాలను, వైవిధ్యతలను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామికంగా పాలించినట్టయి తే, అది మన రాజ్యాంగం చెప్పిన సహకార ఫెడరలిజం అవుతుంది. ఇండియా వంటి వైవిధ్య దేశంలో ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలకు మధ్య సహకార సమన్వయాలు ఎంత అవసరమో స్పష్టంగా గుర్తించినందువల్లనే రాజ్యాంగ రచయితలు బలమైన కేంద్రం, బలమైన రాష్ట్రాలు, సహకార ఫెడరలిజం అనే సూత్రీకరణలను ఎంతో ముందుచూపుతో రాజ్యాంగంలో చేర్చారు. కానీ, పైన చెప్పుకున్నట్టు కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఈ సూత్రీకరణలను తమ ప్రయోజనాల కోసం ఉల్లంఘిస్తూ రావటం వల్లనే తడబడుతున్నాయి. తరచూ ఓడుతున్నాయి. అధికారాన్ని సంపాదించేందుకు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడక తప్పని పరిస్థితులను తమకు తామే సృష్టించుకున్నాయి. కొన్ని దశాబ్దాల కిందటే మొదలైన ఈ స్థితి నుంచి నేటికీ పాఠాలు నేర్చుకోవటం లేదు. అందుకే, ప్రాంతీయ శక్తులు, పార్టీలు ఫెడరలిజం సూత్రాల ప్రాతిపదికగా ఈ సువిశాల వైవిధ్య దేశంలో చిరంజీవులవుతున్నాయి. వాటిని తుద ముట్టించేందుకు కాంగ్రెస్, బీజేపీలలో ఏది ఎన్ని ఎత్తుగడలు వేసినా అది ఎంతమాత్రం సాధ్యం కావటం లేదు. సంఘ్‌పరివార్, బీజేపీ నాయకత్వాలు హిందూత్వ పేరిట ఆ పనిచేయవచ్చునని సాగించిన ఆలోచన సైతం పెండ్యులం కదలికల వలె మిగిలిపోవటం తప్ప, దశాబ్దాలు గడిచినా ప్రాంతీయతలను, ఫెడరలిజాన్ని గోవాల్కర్ తన 'బంచ్ ఆఫ్ థాట్స్'లో రాసినట్టు అంతం చేయలేకపోయాయి. ఆ విషయంలో కాంగ్రెస్ వలెనే ఈ శక్తులు కూడా పైన పేర్కొన్న తమ స్వార్థాలు, బలహీనతల వల్ల విఫలమవుతూ వస్తున్నాయి. ముమ్మందు సఫలం కాగల సూచనలూ లేవు. వాటి స్వభావంలోనే అది ఉన్నది. కనుక ప్రాంతీయతలు, ప్రాంతీయశక్తులు, పార్టీలు చిరంజీవులు.

## ప్రాముఖ్యత కల్గిన రాజ్యాంగ దినోత్సవాన్ని అందరూ గుర్తించాలి



తాడేపల్లి: రాజ్యాంగానికి ఆమోదముద్ర పడ్డ చరిత్రాత్మక ఘట్టానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. 'మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ మరియు సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుంది. అలాంటి ప్రాముఖ్యత కల్గిన రాజ్యాంగ దినోత్సవాన్ని అందరూ గుర్తించాలి.ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ఈవీఎంల పనితీరు గురించి దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొన్నది. వీటి పనితీరుపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మెజారిటీ దేశాలలో బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు జరుగుతున్నాయి. అలాంటప్పుడు మనం కూడా బ్యాలెట్ వైపు ఎందుకు వెళ్లకూడదని మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉండటమే కాదు.. ఉన్నట్టుగా కూడా కనబడాలి. అందరి ప్రాథమిక హక్కు అయిన వాక్ స్వాతంత్ర్యం కొంతకాలంగా అణచివేయబడుతోంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సహా రాజ్యాంగాన్ని రూపొందించిన మన దార్శనిక నాయకులు సమానత్వం వైపు నడిపించారు' అని వైఎస్ జగన్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్



హైదరాబాద్: రాహుల్ గాంధీ మొట్టికాయలు వేయడం వల్లే సీఎం రేవంత్ అదానీ ఇచ్చిన వంద కోట్లు తిరస్కరించాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. మంగళవారం(నవంబర్ 26) కేటీఆర్ తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు.'కొసరు మాత్రమే తిరిగిస్తే సరిపోదు. 12,400కోట్లు ఒప్పందాల సంగతేంటి?రాహుల్,రేవంత్‌రెడ్డిలలో ఎవరు పిచ్చోళ్ళో వాళ్లే తేల్చుకోవాలి.ఇకపై అనుముల రేవంత్ రెడ్డి కాదు..అబద్దాల రేవంత్ రెడ్డి. మైక్రోసాఫ్ట్ డేటా ప్రాజెక్టును అదానీ డేటా సెంటర్ అని రేవంత్ అనడం హాస్యాస్పదం.తనకంటే చిన్నవాడిని కాబట్టి తిట్టినా పడతాను. కానీ కేసీఆర్‌ను అనడానికి రేవంత్‌కు ఎంత ధైర్యం?ఈడీ కేసు కోసం రేవంత్,అతని మంత్రుల లెక్క మేం అదానీ కాళ్ళు పట్టుకోలేదు. బ్యాగులు మోసిన గజ దొంగ రేవంత్‌రెడ్డి.చిట్టినాయుడికి చిప్ దొబ్బిందని నిన్నటి రేవంత్ కామెంట్స్ చూస్తే అర్థమవుతోంది.నేను సైకో అయితే..సీఎం రేవంత్ సన్నాసినా? శాడిస్టా? ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఢిల్లీ నుంచి 8 రూపాయలు కూడా తీసుకురాలేదు.28సార్లు ఢిల్లీ వెళ్ళి..రేవంత్ 28 రూపాయలు కూడా తీసుకురాలేదు.

## అట్టుడుకుతున్న పాక్.. ఐదుగురు సెక్యూరిటీ సిబ్బంది మృతి



పాకిస్థాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ)అధినేత ఇమ్రాన్‌ఖాన్ మద్దతుదారుల ఆందోళనతో పాకిస్థాన్ అట్టుడుకుతోంది. ఇమ్రాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ మద్దతుదారులు ఆదివారం చేపట్టిన నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. ఇమ్రాన్ ఖాన్ భార్య బుష్రా బీబీ, ఖైబర్ పఖ్తుంఖ్వా ముఖ్యమంత్రి అలీ అమీన్ నేతృత్వం వహించిన ఈ కవాతు సోమవారం సాయంత్రం నాటికి ఇస్లామాబాద్ చేరుకుంది. సోమవారం రాత్రి లక్షలాది తరలి వచ్చిన ఆందోళనకారులను కట్టడి చేసేందుకు పోలీసులు పెద్ద ఎత్తున రంగంలోకి దిగారు. నిరసన కారులు రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్తుండగా.. పోలీసులు అడ్డుకున్నారు. రహదారులను మూసివేశారు. ఇస్లామాబాద్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటుచేశారు. తొలగించుకుంటూ నిరసనకారులు ముందుకు రాగా టియర్ గ్యాస్ ప్రయోగించి కట్టడి చేశారు. దీంతో ఆందోళన కారులు పోలీసులపై దాడికి పాల్పడటంతో అయిదుగురు భద్రతా సిబ్బంది మరణించినట్లు, అనేకమంది గాయపడినట్లు పోలీసులు పేర్కొన్నారు. పంజాబ్ ప్రావిన్స్‌లో నిరసనకారులు చేసిన దాడిలో ఒక పోలీసు అధికారి మరణించగా, 119మంది పోలీసులు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు పేర్కొన్నారు. 22 పోలీసు వాహనాలకు నిప్పంటించారని తెలిపారు. ఆందోళనకారుల్లోనూ నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. ఈ నిరసనలు మంగళవారం కూడా కొనసాగుతుండటంతో పాక్ వ్యాప్తంగా హైటెన్షన్ నెలకొంది.

# సమ భాగస్వామ్యంతోనే హింస లేని సమాజం



మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన కోసం నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా విస్తృత క్యాంపెయిన్ చేయాలని 1981లో యునెస్కో ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. 4 దశాబ్దాలు గడిచినా మహిళలపై హింస బహు రూపాల్లో పెరుగుతూనే ఉంది. ఇంటా బయటా మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస వ్యక్తిగత వ్యవహారం కాదు. సమాజం, కుటుంబం, న్యాయ వ్యవస్థ, ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ మహిళలకు న్యాయం, భద్రత కల్పించేలా చర్యలు చేపట్టాలి. కానీ ఆ విధమైన చర్యలు లేవు. స్త్రీల శరీరాన్ని ఒక ప్రాపర్టీగా చూస్తున్నారు. స్త్రీలు 'నో' అంటే వారి అభిప్రాయానికి విలువ, గౌరవం ఇవ్వకపోగా సామూహిక లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, స్వామీజీలు, బాబాలు, న్యాయవాదులు, మహి ళలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారు. వారిపై కేసులు నమోదు కావు. ప్రజాగ్రహంతో నమోదయినా రాజకీయ నాయకుల పలుకుబడితో శిక్షల నుండి తప్పించుకుంటారు. మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు వారి వస్త్రాలు, హావభావాలు, ప్రవర్తన రెచ్చగొట్టే విధంగా ఉండటం వలనే నేరాలు జరుగుతున్నాయని రాజకీయ నాయకులే నిస్సిగ్గుగా వ్యాఖ్యానిస్తున్నారు. నాలుగేళ్ళ చిన్నారుల మీదా అత్యాచారాలు చోటుచేసుకుంటున్నాయి. విధి నిర్వహణలో వున్న కలకత్తా జూనియర్ డాక్టర్ మీదా పాశవిక హత్యాకాండకు పాల్పడ్డారు. దీనికి ఈ పెద్ద మనుషులు ఏం సమాధానం ఇస్తారు? మానవత్వాన్ని మరిచిపోయి మహిళలను సరుకుగా చూపే విష సంస్కృతి కొత్త రూపాల్లో రాజ్యమేలుతున్నది. వ్యాపార ప్రకటనలు, సినిమాలలోనూ వ్యాపార కోణంతో స్త్రీని అసభ్యంగా చిత్రీకరిస్తున్నారు. ఏ వస్తువులు అమ్ముకోవాలన్నా స్త్రీల ఆత్మగౌరవాన్ని, అంగాంగాలను ఎర చూపాల్సిందే! 1986లో అశ్లీల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చినా ఆ తర్వాత సోషల్ మీడియా, టీవీలు, ఇంటర్‌నెట్, యూట్యూబ్ వంటి వాటికి వర్తింపచేస్తూ 2000లో ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ (ఐ.టి) చట్టం చేశారు. ఇందులో సెక్షన్ 67 కింద అసభ్య, శృంగార చిత్రాలను (పోర్నోగ్రఫీ) తీవ్రమైన నేరంగా పేర్కొన్నారు. ఒక మహిళ మీద జరిగిన దాడి ఆమె జీవించే హక్కు పైన, గౌరవంపైన దాడి వంటిది. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుంది. ప్రభుత్వాలు ఘటన జరిగినప్పుడు కంటితుడుపు చర్యలు తప్ప నేరాలను అరికట్టేందుకు నివారణా చర్యలు లేవు. మాదక ద్రవ్యాలు, మత్తు మందులు, అశ్లీల సినిమాలు, సాహిత్యం, సోషల్ మీడియా, సెల్‌ఫోన్‌లో నీలి చిత్రాల వలన వయస్సుతో నిమిత్తం లేకుండా పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు బలవుతున్నారు.

### గడప లోపలా హింసే

మహిళలపై జరుగుతున్న హత్యల్లో 28 శాతం కుటుంబ సభ్యులే చేస్తున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెప్తున్నాయి. మహిళలు భర్త, సన్నిహిత కుటుంబ సభ్యుల చేతుల్లోనే హతమవుతున్న ఘటనలు ఎన్నో. 2022లో ఆత్మహత్య చేసుకున్న 45,028 మందిలో సగానికి పైగా గృహిణులే వున్నారు. 2022లో భారత్‌లో ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం బాలికలు, మహిళలపై 4,28,000 కేసులు నమోదయ్యాయి. అందులో 7.9 శాతం అత్యాచార కేసులు, 21.8 శాతం భౌతిక దాడులు, 31.8 శాతం గృహ హింస కేసులు నమోదైనట్లు నివేదిక తెలుపుతున్నది. నమోదు కాని కేసులు లెక్కకు మించి ఉన్నాయి. 2030 నాటికి మహిళలకు, బాలికలకు సాధికారిత, లింగ సమానత్వాన్ని సాధించాలని ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఐదవదిగా పేర్కొంది. స్త్రీ పురుషుల మధ్య ప్రాకృతిక విభజనను సామాజిక కోణం నుంచి అర్థం చేసుకోవటానికి బదులుగా సామాజిక అసమానతలకు ప్రకృతిని అన్వయించి ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అనే ధోరణి సహించరాని విషయం.

### సమాజంలో స్త్రీ పురుష అంతరాలు

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కేటాయింపు విషయంలో మన రాజకీయ నాయకులు 1996 నుండి తగవులాడుకుంటూనే ఉన్నారు. ప్రజాస్వామ్య సంస్థలన్నింటిలోనూ స్త్రీలు చురుకుగా పాల్గొనడం సాధికారిత సాధనకు అత్యంత అవసరం. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో నిరాఘాటంగా పాల్గొనేంత వరకు వారి హక్కులు నిరాకరింపబడుతూనే ఉంటాయి. బాలికలకు ఉన్నత చదువులు, ఉద్యోగ, నైపుణ్యాలతో పాటుగా పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలి. స్త్రీ పురుష అక్షరాస్యతల మధ్య 17.2 పాయింట్ల తేడా ఉంది. రాజకీయ సాధికారిత సూచికలో భారతదేశం స్థానిక సంస్థల్లో కొంత మెరుగ్గా ఉన్నా విధాన నిర్ణయాలు చేసే పార్లమెంటులో మహిళా ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. 543 స్థానాలలో సుమారు 800 మంది మహిళలు పోటీ చేయగా 74 మంది మాత్రమే ఎన్నికయ్యారు. 2019 కన్నా 4 సీట్లు తగ్గాయి. మొత్తం 13.6 శాతమే. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో పార్లమెంట్‌లో ఆమోదం పొందినా కుంటి సాకులు చెప్తూ అమలు చేయలేదు. బిల్లు అమలైతే 181 మంది మహిళలు లబ్ధి పొందేవారు. న్యూఢిల్లీ వరల్డ్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్టు-2024 ప్రకారం భారతదేశం 146 దేశాల్లో 129వ ర్యాంకులో ఉంది. ఈ తిరోగమనం విద్య, రాజకీయ సాధికారితలో క్షీణత ఫలితమే! నాగరిక సమాజానికైనా పునాది మానవ హక్కులే. మహిళల హక్కులు లేకుండా మానవ హక్కులు లేవు. ఐక్యరాజ్య సమితి 1948 అక్టోబర్ 10 సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన రూపొందించింది. ఆ ప్రకటనలో ప్రజలందరూ వారి జాతి, మతం, లింగ బేధం లేకుండా విద్య, రాజకీయ, ఆర్థిక హక్కులను, మనిషి గౌరవంగా బతకటానికి కావల్సిన హక్కులన్నింటినీ పొందే హక్కును ప్రకటించింది. అయినప్పటికీ జనాభాలో సగభాగంగా వున్న మహిళలు అన్ని విధాలా వెనుకబడే ఉన్నారు. స్త్రీల పట్ల వివక్షను నిర్మూలించేందుకు 1979 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి (యు.ఎన్.ఓ) ఆధ్వర్యంలో జరిగిన సదస్సు స్త్రీల హక్కులు మానవ హక్కులని పేర్కొంది. స్త్రీ పురుషుల మధ్య అసమానత దేశాభివృద్ధికి ఆటంకం. స్త్రీలు, బాలికల ప్రాథమిక హక్కులు మానవ హక్కుల్లో అంతర్భాగమని, వాటిని ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాలంది. సమాజంలోని అన్ని రంగాలలోనూ, అధికారాల లోనూ, నిర్ణాయాత్మక సంస్థలలోనూ మహిళలు సమ భాగస్వాములైనప్పుడే హింస లేని సమాజంతోపాటు, అభివృద్ధి, శాంతి, సమానత సాధ్యమని యు.ఎన్.ఓ వెల్లడించింది. ఆ దిశగా ప్రభుత్వాలు కచ్చితమైన నిర్ణయాలు చేసి అమలు జరపాలి.

# హెచ్చరిక.. మార్గదర్శనం..




మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అధికార కూటములు గెలుపొందాయి. మహారాష్ట్రలో బిజెపి, ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన, అజిత్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి మహాయుతి ఫ్రంట్ సాధించిన అనూహ్య విజయం ఆశ్చర్యపరుస్తుంది. 288 స్థానాలున్న మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సాధారణ మెజార్టీ 145 స్థానాలు కాగా మహాయుతికి 234 స్థానాలొచ్చాయి. కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన, శరద్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి ఫ్రంట్ మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ)కి 48 సీట్లే దక్కాయి. అంచనాలకు మించి ఓట్లు, సీట్లు రావడానికి బిజెపి సహజసిద్ధంగా ప్రయోగించిన హిందుత్వ కార్డు, అస్తిత్వ రాజకీయాలు ప్రధాన కారణం. కుల, మత, ప్రాంతీయ భావాలను తనకు అనుకూలంగా మరల్చుకోవడంలో, ఓట్లను సమీకరించడంలో సక్సెస్ అయిందని ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతుంది. మరాఠా కోటాను తానే తెరమీదకు తెచ్చి, నిరసనగా ఆందోళనలు చేస్తున్న తరగతులను సైతం తన వైపు తిప్పుకుంది. ఉచిత పథకాలొద్దని విపక్షాలకు సుద్దులు వల్లించే బిజెపి, అధికారం కోసం పలు సంక్షేమ పథకాలను ప్రకటించింది. గిరిజన రాష్ట్రం జార?ండ్‌లో జెఎంఎం నేతృత్వంలోని కూటమి ఘన విజయం బిజెపికి మింగుడు పడని వ్యవహారం. రాష్ట్రంలో 81 స్థానాలకుగాను జెఎంఎం ఫ్రంట్ 56 సీట్లు గెలుపొందింది. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎకి కేవలం 24 సీట్లొచ్చాయి. అవినీతి ఆరోపణల కేసులో జెఎంఎం చీఫ్, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేంద్ర బిజెపి సర్కార్ జైలులో పెట్టించింది. సార్వత్రిక ఎన్నికలకు బయటికి రానీయలేదు. బెయిల్ రాకుండా అడ్డుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాలతో మాత్రమే హేమంత్‌కు బెయిల్ లభించింది. హేమంత్ జైలులో ఉండగా కొన్నాళ్లు సిఎంగా పని చేసిన ఆయన సోదరుడు చెంపయి సోరెన్‌ను బిజెపి తమలో చేర్చుకున్నా, ప్రధాని మోడీ, ఇతర బిజెపి పెద్దలు హేమంత్ అవినీతి పరుడంటూ పెడబొబ్బలు పెట్టినా, మత విద్వేషాలు, ఎస్‌టి, నాన్-ఎస్‌టి విద్వేషాలు రెచ్చగొట్టినా ఆ కుట్రలను పటాపంచలు చేసి జెఎంఎం ఫ్రంట్‌కు ప్రజలు ఘన విజయం అందించారు. హేమంత్‌పై బిజెపి చర్యలన్నీ రాజకీయ కక్షతో కూడుకున్నవని గ్రహించి జెఎంఎం ఫ్రంట్‌కు రెండోసారి పట్టం కట్టి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. హేమంత్ సారథ్యంలోని ప్రభుత్వమే తమ హక్కులను పరిరక్షిస్తుందని ఆదివాసీలు, ఇతరులు సైతం నమ్మారు. జెఎంఎం కూటమి విజయానికి అది ప్రకటించిన, ఇంతకు ముందు అమలు చేసిన సంక్షేమ పథకాలూ కారణమే. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల ఫలితాలు పలు హెచ్చరికలతో పాటు మార్గదర్శనమూ కావిస్తున్నాయి. ప్రపంచ ద్రవ్య పెట్టుబడికి, నయా-ఉదారవాద విధానాలకు దేశానికి మహారాష్ట్ర ముఖద్వారం. ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం నాగ్‌పూర్ ఈ రాష్ట్రంలోనిదే. అందుకే మహారాష్ట్ర చేజారి పోకుండా ఎన్నికల ప్రకటనలో జాప్యం సహా అన్ని పాచికలనూ బిజెపి వాడింది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన విపక్ష ఎంవిఎ చివరి వరకు ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉంది. సీట్ల సర్దుబాట్లలో అసంతృప్తులు, పార్టీల ఆధిపత్య ధోరణి ఎంవిఎను ఘోరంగా దెబ్బతీసింది. జార?ండ్‌లో బిజెపి కుయుక్తులను జెఎంఎం కూటమి సమర్ధవంతంగా ఎదుర్కొని విజయ తీరాలు చేరింది. మహారాష్ట్రలో మోడీ చరిష్మా పని చేసిందని ఊరేగుతున్న బిజెపికి జార?ండ్‌లో అదేమైందో విశదీకరిస్తే బాగుంటుంది. అటవీ రాష్ట్రమైన జార?ండ్‌లో సహజ వనరులను అదానీ, ఇతర కార్పొరేట్లకు ధారాదత్తం చేయాలన్న బిజెపి పన్నాగం పారలేదు. వయనాడ్‌లో ప్రియాంక గెలుపు ఊహించినదే. దేశ వ్యాప్తంగా ఉప ఎన్నికలు జరిగిన 46 అసెంబ్లీ స్థానాల్లో అత్యధికంగా అధికార కూటములు, పార్టీలు నెగ్గాయి. మహారాష్ట్రలో దహాను స్థానంలో సిపిఎం జయకేతనం వామపక్ష, ఆదివాసీ హక్కుల, కార్మిక, ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో స్వంతంగా మెజార్టీ కోల్పోయి కేంద్రంలో సంకీర్ణ సర్కారు నడుపుతున్న బిజెపికి హర్యానా, మహారాష్ట్ర గెలుపులు ఊతమిస్తున్నాయి. మతతత్వ-కార్పొరేట్ విధానాలను మరింత ముందుకు తీసికెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది. ప్రజలు అప్రమత్తతతో మెలగాలి.